ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 12, జనవరి 2026 16 పేజీలు



పంచభూతాల్లో ముఖ్యమైనది గంగా మాత
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





# వైభవోపేతంగా గోదావరి.. నదీ హారతి

2వ పేజీలో...

**భద్రాచలం ప్రభాతవార్త**

పంచభూతాల్లో ముఖ్యమైనది గంగా మాత అని ప్రతి మనిషికి నీరు అనేది చాలా అవసరమని భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి కరకట్టల పక్కన సాంప్రదాయం ఉట్టిపడేలా గోదావరి హారతి నిర్వహించడం వలన గోదావరి నది ప్రాముఖ్యత ప్రజల్లో అవగాహన పెంపొందించి నది సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని చేసి భక్తి భావం పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని గోదావరి కరకట్టల దగ్గర



# జగత్కిలాడీలు

## రూ.547 కోట్లు దోచేశారు

- సత్తుపల్లి కేంద్రంగా అంతర్జాతీయ దొంగలముఠా
- సాంకేతిక పరిజ్ఞానంతో సర్వం మాయ
- 24 మందిపై కేసు నమోదు
- ఇప్పటికే 18 మంది అరెస్ట్
- విస్తుపోయే విషయాలు వెల్లడించిన పోలీస్



2వ పేజీలో...

**సత్తుపల్లి/పెనుబల్లి, ప్రభాతవార్త**

సాంకేతిక పరిజ్ఞానంతో మానవాళికి మంగళకర ఫలితాలు అందించాల్సింది పోయి.,అమాయక ప్రజల కష్టాన్నే దోచుకుని చివరికి కటకటాలపాలైన అంతర్జాతీయ దొంగల ముఠా కథ కంచికి చేరింది. ఒకటా రెండా ఏకంగా రూ.547 కోట్ల ప్రజాధనాన్ని వారికి తెలియకుండా వారి బ్యాంకు అకౌంట్లనుంచి కాజేయడమంటే మాటలా. సత్తుపల్లి కేంద్రంగా



2వ పేజీలో...

## శతాబ్ది ఉత్సవం సభ విజయవంతానికి
# సిపిఐ ముమ్మర ప్రచారం

- భారీ ఏర్పాట్లు
- లక్షలాది మంది సభకు హాజరవుతారని అంచనా
- సభ విజయవంతం కోసం నాయకుల కృషి
- జాతీయ, రాష్ట్ర నాయకులకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఫ్లెక్సీల ఏర్పాటు

**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ఖమ్మం మహాసభగా మార్చేందుకు విస్తృత ప్రచారం, భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి.



2వ పేజీలో...

# అధికారులకే భయం!

- యంత్రాంగం పూర్తిగా లొంగిపోయిందా?
- మూడు నెలల అక్రమ రవాణా..
- ఇల్లందు-సింగరేణిలో ఎర్రమట్టి దోపిడీ
- గిరిజన హక్కులను ఎవరూ కాపాడరా?
- ప్రభుత్వ వ్యవస్థ ఇంత బలహీనమా?
- అక్రమ మైనింగ్ దందా వెనుక గోప్య శక్తులు!
- రెవెన్యూ దాడి పేరుతో లావాదేవీల నాటకం? !!
- డిసెంబర్ 12 ఘటనపై పెరుగుతున్న అనుమానాలు

## మట్టి మాఫియాకే ధైర్యం!

**ఇల్లందు, ప్రభాతవార్త**

ఇల్లందు-సింగరేణి ప్రాంతాల్లో నెలల తరబడి సాగుతున్న అక్రమ ఎర్రమట్టి రవాణాపై అధికారులు కనీసం కళ్లెరగని స్థితి నెలకొంది. రోజు వందలాది ట్రాక్టర్లు అడవులను కొల్లగొట్టి మట్టిని తరలిస్తున్నా..

## వైభవోపేతంగా గోదావరి నదిహారతి

(మొదటి పేజీ తరువాయి..)

ది రివర్ ఫెస్టివల్ లో భాగంగా ఏర్పాటుచేసిన నదీ హారతి కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించిన అనంతరం నదిహారతి జ్యోతి వెలిగించి అర్చకుల దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తులలో భక్తి భావం మరియు స్థానిక సాంప్రదాయాల పరిరక్షణ దృష్ట్యా భక్తులలో ఆధ్యాత్మికత పెంపొందించి నదీ సంరక్షణలో భాగస్వామ్యం చేయడానికి, శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకోవడానికి వేరే రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున ప్రతి ఆదివారం గోదావరి అమ్మ నదిహారతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

గత నెల 27వ తారీఖు నాడు ప్రారంభించిన ఈ కార్యక్రమానికి దేవస్థానం అర్చక స్వాములు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగు తుందని, ఇంకా భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించాలని అన్నారు.

అనంతరం నదిహారతి కార్యక్రమం తిలకించడానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడానికి వెయ్యి రూపాయలు అర్చక స్వాములకు జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, సిఎస్ఆర్ సమ్మెట్ డైరెక్టర్ సుమంత్, అర్చక స్వాములు రవికుమార్, వజ్జల రవి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగత్కిలాడీలు

(మొదటి పేజీ తరువాయి..)

యదేచ్ఛగా సాగిన ఇంటర్నేషనల్ క్రైం కహానీ వింటే ఒళ్ళుగగుర్పొడుస్తుంది. మన డబ్బుకి కనీస రక్షణ లేదనే భయం నిద్రలేకుండా చేస్తుంది. ఖమ్మం జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్.,ఈ దుర్మార్గానికి సంబంధించిన విషయాలను ఆదివారం పెనుబల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. కమీషనర్ చెప్పిన అంశాలిలా ఉన్నాయి. సత్తుపల్లి ప్రాంతానికి చెందిన పోట్రు.మనోజ్‌కళ్యాణ్, ఉడతనేని.వికాస్‌చౌదరి ల నేతృత్వంలో యదేచ్ఛగా సాగిన సైబర్ క్రైం విలువ అక్షరాలా రూ.547కోట్లని ఆయన ప్రకటించారు. గత నెల 24 తేదీన తుంబూరు నివాసి మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ మొదలెట్టగా ఇంతటి భారీ మోసం బయటపడిందని, నిరుద్యోగులకు ఉపాధి కల్పన పేరుతో వలపన్ని ఈ వికాస్‌చౌదరి, మనోజ్‌కళ్యాణ్, పోట్రు ప్రవీణ్, మేడా భానుప్రకాష్, మేడా సతీష్, మోరంపూడి చెన్నకేశవ అనే వ్యక్తులు సైబర్‌నేరానికి పాల్పడ్డారని వివరించారు. దర్యాప్తులో భాగంగా నిందితులు వికాస్‌చౌదరి, మనోజ్‌కళ్యాణ్ ల కుటుంబ సభ్యులు ఇతర సన్నిహితుల బ్యాంకు అకౌంట్లను తనిఖీ చేయగా కళ్ళుబైర్లుకమ్మే నిజాలు వెలుగు చూశాయని కమీషనర్ పేర్కొన్నారు. మనోజ్ ఖాతాలో రూ.114.18కోట్లు, అతని భార్య మేడా భానుప్రియ రెండు అకౌంట్లలో రూ.45.62కోట్లు, మనోజ్‌కళ్యాణ్ సమీప బందువు మేడా సతీష్ ఖాతాలో రూ.135.48కోట్లు, బొమ్మిడాల నాగలక్ష్మి ఖాతాలో రూ.81.72 కోట్లు, కరీంనగర్ నివాసి తాటికొండ రాజు కి చెందిన నరసింహ్ కిరాణా అండ్ డెయిరీ ఖాతాలో రూ.92.54కోట్లు, ఉడతనేని వికాస్‌చౌదరి ఖాతాలో రూ.80.41 కోట్ల లావాదేవీ జరిగినట్లు కనుగొన్నామని వెల్లడించారు. సత్తుపల్లి చుట్టుపక్కల అనేకమంది నిరుద్యోగులను ఎంచుకుని వారికి ఉద్యోగాల ఆశచూపి.,జాతీయ బ్యాంకుల్లో వారితో ఖాతా తెరిపించి ఆయా అకౌంట్లలో క్రెడెన్షియల్స్ తీసుకుని ఈ నిందితులు కోట్ల రూపాయల సైబర్ క్రైం నేరాల సొత్తుని జమచేయడానికి వినియోగించారని దత్ వివరించారు. వీరు అంతర్జాతీయ సైబర్ క్రైం నేరస్థులతో జతకట్టి విదేశాల్లో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ.,వాటిద్వారా స్వదేశంలోని కొందరు పౌరులకు పెట్టుబడి, మ్యాట్రిమోని, రివార్డ్‌పాయింట్స్, గేమింగ్, బెట్టింగ్, షేర్ మార్కెటింగ్ ఇన్‌వెస్టిమెంట్, అలానే క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్, వంటి పద్ధతుల్లో పెద్దఎత్తున అక్రమ నగదు లావాదేవీలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈదగాకోర్ల మోసాలకు ఆకర్షింపబడే వారిని వారి టెలిగ్రామ్ గ్రూపుల్లో సభ్యులుగా చేర్చి, తర్వాత వారికి మోసపూరిత లింకులు పంపి వారి అకౌంట్లనుంచి డబ్బులు దోచేశారని తెలిపారు. ఇలా పోగుపడిన కోట్ల డబ్బుని వారి ఏజెంట్లద్వారా ముందుగానే తెరిపించిన బ్యాంకు అకౌంట్లలోకి బదలాయించి తదుపరి కరెంట్ ఖాతాకు మార్చి చివరిగా పర్సనల్ అకౌంట్లకు అమెరికన్ డాలర్లు, క్రిప్టో కరెన్సీల రూపంతో మళ్ళించుకున్నారని కమీషనర్ దత్ పేర్కొన్నారు. ఈ కేసులో ముందుగా ప్రధాన నిందితుడు పోట్రు ప్రవీణ్ ని అరెస్ట్‌చేసి కోర్టుముందు హాజరుపరిచామని, అక్కడినుంచి తీగని లాగుతుంటే పెద్దడొంకంతా కదులుతున్నదని ఆయన చెప్పారు. నేరాలకు సహకరించిన సదాశివునిపాలెం, సీతారాంపురం, రామానగరం, తుమ్మూరు గ్రామాలకు చెందిన జుంజునూరి శివకృష్ణ, వడ్లమూడి నరేంద్ర, మల్లాది శివ, సాధు పవనసందీప్, సాధు సంధ్య, సాధు లేఖ, లతోపాటు లింగపాలెం నివాసి జొన్నాదుల తిరుమల, కందుకూరి మణికంఠ, తన్నీరు మహేష్, గోళ్ళమూడి నాగముఖేష్, కంచపోగు శ్రీనివాస్, రాయల అజయ్‌కుమార్, రాయల గోపి, పల్లా గణేష్, రాయల గోపీచంద్, కందుకూరి జగదీష్, కరీంనగర్‌కి చెందిన తాటికొండ రాజు, లను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమీషనర్ వెల్లడిస్తూ.,దర్యాప్తులో చాకచక్యంగా పనిచేసిన పోలీస్ సిబ్బందిని అభినందించారు. ప్రతీ పౌరుడూ ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని, దేన్నీ తెలిగ్గా తీసుకుని మోసపోవద్దని ఆయన హితవుపలికారు.

## అధికారులకే భయం!

(మొదటి పేజీ తరువాయి..)

అధికార యంత్రాంగం మాత్రం 'కనిపించనట్టే చూడటం' కొత్త పంథా తీసుకుంది. మూడు నెలలుగా మాఫియా చెరగని దందాకు పాల్పడుతున్నా.. ఈ వ్యవహారం గురించి సంబంధిత శాఖలకు అస్సలు పట్టనట్టే ఉంది.ఏజెన్సీ చట్టాలే పాదాల కింద పడి పోయినా, గిరిజన హక్కులు తుంగలో తొక్కబడుతున్నా, రెవెన్యూ-మైనింగ్ శాఖల సిబ్బంది మాత్రం చేతులు ఏత్తేసినట్టే చిత్రమంటూ స్థానికులు మండిపడుతున్నారు. మాఫియా బెదిరిస్తే అధికారులు నోరెళ్లబెట్టే పరిస్థితి ఏంటి? ప్రభుత్వ వ్యవస్థ అంత బలహీనమైందా? అన్న ప్రశ్నలు జిల్లా అంతటా చర్చనీయాంశమయ్యాయి. డిసెంబర్ 12న జరిగిన టిప్పర్ల ఘటన ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది. రెవెన్యూ సిబ్బంది టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్టే.. కానీ కాసేపటికే భారీ మొత్తం తీసుకుని వాటిని వదిలేశారన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. దాడుల పేరుతో వసూళ్లు.. ప్రజాసేవ పేరుతో మాఫియా సే? అంటూ జనాలు ప్రశ్నిస్తున్నారు.కలెక్టర్ స్పందించినా.. క్షేత్రస్థాయి అధికారులు మాత్రం కదలిక లేకుండా ఉండటమే పరిస్థితిని మరింత అనుమానా స్పదంగా మార్చింది. మాఫియా అడ్డతీరు థమూరు పడుతుంటే.. ప్రభుత్వం యంత్రాంగం మాత్రం మోనంగా ఉండటం ఏ అర్థం? ఇలాగే వదిలేస్తే చట్టం, క్రమశిక్షణ అనే పదాలకే విలువ మిగలదని పౌరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శతాబ్ది ఉత్సవం సభ విజయవంతానికి సిపిఐ ముమ్మర ప్రచారం

(మొదటి పేజీ తరువాయి..)

లక్షలాది సంఖ్యలో ప్రజలు సభకు హాజరవుతారని అంచనా వేసిన పార్టీ, పట్టణం నిండు రెడ్ వేవ్‌తో కదిలేలా చర్యలు చేపట్టింది. 40 వేల జెండాలు - 15 వేల జనసేవాదళ్ కవాతుసభ రోజు నగర వీధులంతా ఎర్రజెండాలతో ఎర్ర సముద్రంలా మారనున్నాయి.40 వేల జెండాలు సిద్ధం,15 వేల మందితో జనసేవాదళ్ కవాతు,కుడిచేతిలో జెండా, ఎడమచేయి పైకెత్తి నినాదాల కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.గత వారం రోజులుగా సిపిఐ కార్యాలయంలో కార్యకర్తలు కర్రలకు జెండాలు అమర్చే పనిలో బిజీగా ఉన్నారు.ఫ్లెక్సీలు, కటౌట్లతో ఖమ్మం ఎర్రని చరిత్ర మాట,జిల్లా వ్యాప్తంగా భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేసికమ్యూనిస్టు పార్టీ పోరాట చరిప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలుపాలకుల వైఖరిప్రజా పోరాటాల అవసరంప్రముఖంగా తెలియజేస్తున్నారు. అమరుల త్యాగాలను స్మరించుకునే ప్రత్యేక కటౌట్లు దర్శనమివ్వనున్నాయి. నెల 13న ఎర్ర బెలూన్లు - 14న ఇంటింటా ఎర్రజెండాప్రచార కార్యక్రమాల్లో భాగంగాఈ నెల 13న జిల్లా వ్యాప్తంగా భారీ ఎర్ర బెలూన్లు14న ఇంటింటా ఎర్రజెండా ఎగురవేఇప్పటికే రెండు దఫాలు జీపుజాతాలతో ప్రచారం పూర్తి కాగా, ఇప్పుడు ప్రతి గ్రామంలో ఆటోల ద్వారా సభ ప్రచారం కొనసాగుతోంది.40 దేశాల ప్రతినిధులకు ఆహ్వానం - స్వాగత బ్యానర్లు సిద్ధంసభకు 40 దేశాల నుంచి ప్రతినిధులు రానుండటంతో ప్రత్యేక ఆహ్వానాలు పంపించారు. సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులకు స్వాగత బ్యానర్లు నగరంలో ఏర్పాటు చేస్తున్నారు.12న కవి సమ్మేళనం - రెడ్ కల్చర్‌కు రంగుశతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో 12న కవి సమ్మేళనం ఏర్పాటు చేసి కార్యక్రమాలకు సాంస్కృతిక శోభను జోడించనున్నారు.సర్వత్ర ముమ్మర ఏర్పాట్లు.. విజయసభ కోసం సిపిఐ యావత్ యంత్రాంగం పనిప్రచారం ఒక పక్క, ఏర్పాట్లు మరోప!!క్కఇలా శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను చారిత్రక విజయంగా నిలపడానికి సిపిఐ ఖమ్మం జిల్లా మొత్తం యంత్రాంగం నిమగ్నమై ఉన్నది.

## ఓసీలకు ప్రత్యేక రిజర్వేషన్ లు ఏర్పాటు చేయాలి....

*తొర్రూరు జనవరి 11 ప్రభాతవా*

ఓసీలకు విద్య ఉద్యోగ అవకాశాల్లో బీసీ ఎస్సీ ఎస్టీల మాదిరిగా ప్రత్యేక రిజర్వేషన్ లు ఏర్పాటు చేయాలని తొర్రూరు ఓసి జేఏసీ బాధ్యుడు ముద్దం విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఓసి జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించే ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ సభకు మండలంలోని ఓసిలు ప్రత్యేక వాహనాల్లో భారీగా





తరలి వెళ్లార... ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని,ఓపెన్ కేటగిరిలో అన్ని సామాజిక వర్గాలు పోటీ పడడం వల్ల ఓసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఆర్థిక వెనకబాటు కోణంలో రిజర్వేషన్ ఫలాలు అందించాలన్నారు.సామాజిక భద్రత కోసమే ఓసీల పోరాటమని, ఓసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.ఓసి, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాల పరిమితి కలిగి ఉండాలన్నారు. విద్యా ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలన్నారు. ఓసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫతేపురం సర్పంచ్ ఇట్టె మాధవరెడ్డి,నాయకులు ప్రొద్దుటూరి గౌరీ శంకర్,మచ్చ సురేష్, లేగల వెంకట్ రెడ్డి,రావుల అనిల్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,జక్కుల రామ్ రెడ్డి,అనుమాండ్ల సుధాకర్ రెడ్డి , సోమిరెడ్డి,సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓసీల సింహగర్జన సభకు తరలివెళ్ళిన నాయకులు

*ఇనుగుర్తి, జనవరి 11, ప్రభాతవా*

జాతీయ మరియు రాష్ట్రాల స్థాయిలో ఓసీ కమీషన్ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్ మరియు మరికొన్ని ఓసీల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా వరంగల్ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం లో ఆదివారం నాడు తలపెట్టిన ఓసీల సింహగర్జన భారీ బహిరంగ సభకు ఇనుగుర్తి మండల కేంద్రం నుండి ఓసీ సంఘాల నాయకులు, ఓసీ జేఏసీ బాధ్యులు తరలివెళ్ళారు. పెద్ద బస్టాండ్ సెంటర్ వద్దనున్న ఓసీజేఏసీ జెండా గద్దె వద్ద నినాదాలు చేస్తూ.. సమావేశానికి తరలివెళ్ళారు. ఓసీ జేఏసీ నాయకులు గంజి వీరేందర్ రెడ్డి, బొబ్బిలి మహేందర్ రెడ్డి, వజినెపల్లి శ్రీధర్, పరుపాటి వెంకట్ రెడ్డి, బొబ్బిలి మల్లారెడ్డి, గంజి తిరుపతి రెడ్డి, కొడకండ్ల నరేందర్ రెడ్డి, గంజి యాకూబ్ రెడ్డి, అనుమాండ్ల రవీందర్ రెడ్డి, అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, అచ్చిరెడ్డి తదితరులు వెళ్ళారు.



# అజయ్ కుమార్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పిలుపు

నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):

సిపిఎం నాయకుడు చావా అజయ్ కుమార్ ఆశయాల సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు!! సుదర్శన్ రావు!!పిలుపు నిచ్చారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముటాపురం గ్రామ సిపిఎం నాయకుడు చావా అజయ్ కుమార్ సంతాప సభ పార్టీ నాయకులు ఇంటూరి అశోక్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. తొలుత అజయ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. అనంతరం జరిగిన సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ చావా అజయ్ కుమార్ కుటుంబమంతా పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. అజయ్ కుమార్ ఆకస్మిక మృతి పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న రోజులలోఉద్యమించడమే చావా అజయ్ కుమార్ కు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు బుగ్గవీటి సరళ,సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు,సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంజిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కె.వి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి ్క, రాసాల కనకయ్య, ఏలూరి రంగారావు, సర్పంచ్ ఏలూరి రామారావు, బిజెపి రాష్ట్ర నాయకులు నున్నా రవికుమార్, మండల కాంగ్రెస్ నాయకులు గుడిమల్ల మధు, మృతుడు చావా అజయ్ కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం

తల్లాడ, జనవరి 11, (ప్రభాతవార్త

సాంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకునేందుకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం అని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు దాలంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. బాలభారతి విద్యాలయంలో ముగ్గుల పోటీల్లో విజేతలకు పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు యాసా నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, రామచంద్రాపురం సర్పంచ్ తోట రామారావు, తల్లాడ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డితో కలిసి బహుమతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలకు కులం లేకుండా అన్ని కులాల మహిళలను సమాయత్తం చేసి, ముగ్గుల పోటీలు నిర్వహించడం మంచి సాంప్రదాయం అని గుర్తు చేశారు. మొదటి బహుమతిగా నరాల ఉషారాణికి, ద్వితీయ బహుమతి నరాల మౌనికకు, తృతీయ దగ్గుల మౌనికకు అందజేశారు. కార్యక్రమానంతరం మండలంలో మున్నూరు కాపు నుండి పంచాయితీ ఎన్నికైన వార్డు సభ్యులను, సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంగాపురం సర్పంచ్ దుగ్గిరాల నర్సింహారావు, రాధాకృష్ణమూర్తి, కె. కాశేశ్వరరావు పాల్గొన్నారు.



# రెండేళ్ళుగా కుంటుపడిన అభివృద్ధి

తల్లాడ, జనవరి 11, (ప్రభాతవార్త

రెండు సంవత్సరాల నుండి గ్రామాల్లో సర్పంచ్‌లు లేక అభివృద్ధి కుంటుపడిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం గోపాలపేట ఉప సర్పంచ్, వార్డు సభ్యుల అభినందన సభ మాజీ




ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతి పంచాయితీకి ఓ ట్రాక్టర్ మంజూరు చేసిందని, అవి ప్రస్తుతం కనబడటం లేదని వాపోయారు. నూతన పాలకవర్గాలు అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. మాజీ ఎంపిపి దొడ్డా శ్రీను మాట్లాడుతూ అన్నారుగూడెం, బాలపేట, గోపాలపేట గ్రామాల్లో బీఆర్ఎస్‌కు గ్రామపంచాయితీ ఎన్నికల్లో ప్రజలు మంచిగా ఆదరించారని గుర్తు చేశారు. కార్యక్రమానంతరం బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను సండ్ర సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెరిక నాగేశ్వరరావు, గొడ్ల ప్రభాకరరావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్ , దొడ్డా చిన్న శ్రీను, కొమ్మినేని శ్రీనివాసరావు, జివిఆర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు బైక్ ర్యాలీ నిర్వహించారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

### ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ముందం

కారేపల్లి జనవరి11 (ప్రభాత వార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందంజలోనే ఉంటుందని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.సింగరేణి మండల కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్యే ముఖ్య



అనుచరుడు ధారావత్ వినోద్ నాయక్ రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. క్యాలెండర్‌లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకుల చిత్రాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాలు ప్రతిబింబించేలా రూపకల్పన చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, కార్యకర్తల సమష్టి కృషితో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కొణిజర్ల ఎస్సై,వైరా ఎస్సై పుష్పాల రామారావు, ,మండల, గ్రామస్థాయి నాయకులు, యువకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండితాపురంలో పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం

### మహా కరుణ శాఖాహార సద్భావన ర్యాలీ

### 100 మందికి పైగా పాల్గొన్న పిరమిడ్ మాస్టర్లు

కామేపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం పండితాపురం గ్రా మంలో జె.స్వర్ణలత వారి కుటుంబ సభ్య లు నిర్మించిన విశ్వ క్రాంతి పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్స వం సందర్భంగా మహాకరుణ శాకాహార సద్భావన ర్యాలీ, సామూహిక ధ్యానం ఆదివారం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షులు, పీఎంసీ ట్రస్టీ ధ్యాన గద్దర్



భూపతి రాజు,తెలంగా ణ రాష్ట్ర పిరమిడ్ సేవాదళ్ ఉపాధ్యక్షు లు,పీఎంసీ ట్రస్టీ సూరంపల్లి హనుమంత రావు,మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టీ, ఖమ్మం పిఎస్ఎస్ఎం అధ్యక్షురాలు కాటేపల్లి శైలజ,పిరమిడ్ సేవాదళ్ జోనల్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్,పిరమిడ్ సే వాదళ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ నాగేశ్వరరావు,సీనియర్ పిరమిడ్ మాస్ట ర్లు వెంకటేశ్వర్లు,ఉమామహేశ్వరరావు, కృష్ణ, భాస్కర్, తులసమ్మ,రామారావు 100 మందికి పైన పిరమిడ్ మాస్టర్లు పా ల్గొన్నారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ ధ్యానము, శాకాహారం ప్రాముఖ్యతను వివరించారు ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కొంత సమయం ధ్యానం చేసి సంపూర్ణ ఆరోగ్యంగా, ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని కోరారు




# కోడి పందాల నిర్వాహకులపై కేసులు నమోదు

### 4 పుంజులు, 20 వేల నగదు స్వాధీనం

తల్లాడ, జనవరి 11, (ప్రభాతవార్త

తల్లాడ మండలం బాలపేట గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై తల్లాడ ఎస్సై ఎన్. వెంకట కృష్ణ దాడి చేసి 4 కోడి పుంజులు,



12 కత్తులు, రూ. 19050 నగదును స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆదివారం కోడిపందాలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో మఫ్టీలో వెళ్ళి నిర్వాహకుడు వేముల శ్రీనుతో పాటు వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. వేముల శ్రీనుపై గతంలో కూడా కేసులు ఉన్నాయని ఇతనిపై సస్పెక్ట్ షీట్ తెరుస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పేకాట, కోడి పందాలు, జూదానికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొట్టిన కారు

అశ్వాపురం, (ప్రభాతవార్త జనవరి 11




సీతారాంపురం గ్రామము వద్ద మణుగూరు నుండి కొత్తగూడెం వైపు వెళ్తున్న కారు అదే సమయంలో భద్రాచలం నుండి అశ్వాపురం వస్తున్న మండలంలోని గొల్ల గూడెం గ్రామానికి చెందిన ఆటోను ఢీకొట్టడంతో ఇద్దరికీ స్వల్ప గాయాలై,ఒక చిన్న పాపకు చేయి విరిగినది.పెద్ద ప్రమాదం తప్పటంతో కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# శ్రీకృష్ణ దేవాలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలంలోని శ్రీకృష్ణ దేవాలయంలో అత్యంత ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఆదివారం కూడార్రై మహోత్సవం అనగా, గోదాదేవి శ్రీ రంగనాథునికి ధనుర్మాసంలో తిరుప్పావై ద్వారా పూజలు చేసి స్వామి కృపకు పాత్రురాలైశ్రీరంగనాథునిలో ఐక్యమగుటకు 108 గంగాళాలతో స్వామివారికి ప్రసాద నివేదన చేసి ప్రత్యేకంగా అందరినీ కూడగట్టి కూడార్రై మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ దేవాలయంలో 108 మంది మహిళలు స్వామివారికి కూడార్రై మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆ ఉత్సవాన్ని చూసి ఆనందించారు. తమ తమ సంకల్పాలను కూడా స్వామికి విన్నవించుకున్నారు. అందరూ తీర్థప్రసాదాలు



తీసుకొని స్వామి కృపకు పాత్రులు అయ్యారు.

## మైనారిటీ గురుకులంలో ఐదో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

**- ప్రిన్సిపల్ వెంకట గీతా జ్యోతి**




**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 202627 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పి వెంకట గీత జ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతిలో 40 సీట్లకు గాను , 30 మైనారిటీలకు , 5 బీసీ లకు, 2 ఎస్సీ లకు, 2 ఎస్టీ లకు, 1 ఓసీ సీట్లు కలవని, ప్రవేశాల కోసం విద్యార్థులు నేరుగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాల కోసం 9553745430 (ప్రిన్సిపాల్),7995057880(పాఠశాల) ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పర్ణశాలలో ధనుర్మాస వ్రతం మహోత్సవాలు





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా శ్రీ ఆండాలమ్మ వారికి 108 గిన్నెలతో పాయసాన్ని నింపి ఆరగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు ఆదివారం 27వ పాశురం కూడార్రై విశేష పాశురం నిర్వహించారు తొలుత ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ ధనుర్మాస వ్రత సేవాకాలం బాల భోగ నివేదన మూలమూర్తులకు పంచామృతాలతో అభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించారు అనేకమంది భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీం తారక్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**భద్రాచలం (టౌన్), ప్రభాతవార్త :** పట్టణంలోని టీం తారక్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక హరిత టూరిజంలో ఆదివారం ఉదయం అధ్యక్ష కార్యదర్శులు గరిమెళ్ళ సాయి, బాచినేని మణిదీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ఎస్కె అజీమ్, గౌరవ సలహాదారులు విజ్జిగిరి రాజా కిరణ్ పాల్గొని మాట్లాడుతూ... కేవలం సినిమా విడుదలకు బ్యానర్లు మాత్రమే కట్టడం కాకుండా ఎన్టీఆర్ పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి టీం తారక్ సిద్ధంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సైతం అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని ముఖ్యంగా బ్లడ్ క్యాంపు లాంటివి ఏర్పాటు చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడంలో టీం తారక్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ భద్రాచలం అధ్యక్షులు గరిమెళ్ళ సాయి, కార్యదర్శి బాచినేని మణిదీప్, బాచినేని అనిల్,



అరవింద్, కర్రి విజయ్, రజక్, అభిరామ్, మణుగూరు టీం తారక్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జానపద సాంస్కృతిక కళా సంక్రాంతి సంబరాలు

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :** భద్రాచలం లో కమ్మవారి సేవా సత్రంలో డా. యు. వి ర్నత్న మేనేజింగ్ డైరెక్టర్, డా. ధనాశి ఉషారాణి నిర్వాహకులకు గా ఆదివారం ఉద్నయ జానపద సంక్రాంతి కళా సంబరాలు, సాహిత్య సాంస్కృతిక వేదిక తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ యొక్క సాంస్కృతిక కళావేదికకు అనేకమంది కళాకారులు జానపద కళాకారులు నృత్యకారులు కవులు సాహితీవేత్తలు వందల సంఖ్యలో హాజరయ్యారు. సాంస్కృతిక జానపద కార్యక్రమాలను తిలకించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాళ్లూరు పంచాక్షరయ్య, పాకాల దుర్గాప్రసాద్,గొల్ల భూపతి



రావు, సిద్దులు మాస్టారు, బూసిరెడ్డి శంకర్ రెడ్డి, భద్రాచల కళాకారులు కవి పోలీస్ ప్రసాద్, తులసీదాస్ మూర్తి,దత్తతలు పాల్గొన్నారు. కళాకారులు కొందరికి విశిష్ట సేవ పురస్కారాలు,మరికొందరికి నాట్యరత్న, సర్టిఫికెట్స్, చిరు సన్మానం అందజేశారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఔదార్యం

**- మారుమూల గిరిజన ప్రజలకు రగులు, టార్పిలిన్,దుస్తులు వితరణ**

**చర్ల ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ద్వారా రగ్గులు , టార్పాలిన్,దుస్తులు పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ చర్ల మండలం లోని మారుమూల గిరిజన గ్రామలైన చెన్నాపురం, యర్రం పాడు, గోరుకొండ, రాళ్లగడ్డ లలో 250 కుటుంబాలకు రూ.5 లక్షల విలువ గల రగ్గులు, టార్పాలిన్, డ్రస్ లు మొదలైన దుస్తులను పంపిణి చేసినట్లు రెడ్ క్రాస్, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమం కు జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్, ఏ ఎస్ పి భద్రాచలం విక్రమ్ కుమార్ సింగ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఏ. శ్రీరాములు, అభయ ఫౌండేషన్ లు సమకూర్చారని వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వై. సూర్య నారాయణ, జి. రాజ రెడ్డి, డాక్టర్. వేముల. కామేశ్వరరావు, సీఐ అఫ్ పోలీస్, చర్ల, రాజవర్మ, ఎస్ ఐ అఫ్ పోలీస్ నర్సిరెడ్డి, సర్పంచ్ మడకం. నంద, ముసికి. సోమయ్య, ఎట్టి, చిన్ని, ముసికి. రాజయ్య, వి. వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, మారుతీ నర్సింగ్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం ఎన్నిక

**- సేవా సంకల్పంతో ముందడుగు**

**- ప్రెసిడెంట్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :




సేవే లక్ష్యంగా, సమాజ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం భద్రాచలం పట్టణంలో ఘనంగా ఏర్పాటైంది. పట్టణంలోని కమ్మసేవ సమితి సత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన సభ్యులతో పాటు కార్యవర్గ సభ్యులకు అమృతపల్లి కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యవర్గంలో అధ్యక్షుడిగా చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శిగా భూక్యా రంజిత్ నాయక్, ట్రెజరర్ గా గుంట్టముక్కల భరత్ కుమార్ఎంపికయ్యారు. వీరితో పాటు పలువురు నూతన సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల, జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కమల రాజశేఖర్, సెక్రటరీ మోర్తాల సిద్ధారెడ్డి హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులుఅడుసుమిల్లి జగదీశ్, రామలింగేశ్వరరావు, భీమవరపు వెంకటరెడ్డి, బాలనర్స రెడ్డి, తిప్పన సిద్ధులు, చావా లక్షీ మ్నారాయణ, పరిమి సోమేశఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### - ప్రమాద బాధితులకు లయన్స్ క్లబ్ అండ

కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ మానవీయతను చాటుకుంది. రోడ్డు ప్రమాదంలో కాలు, తుంటి విరిగిన సొల్లేటి స్టాలిన్ వైద్య చికిత్స నిమిత్తం లయన్స్ క్లబ్ భద్రాచలం మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ సంయుక్తంగా రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే సారపాకకు చెందిన చిన్నారి మంటల్లో పడి గాయపడిన ఘటన నేపథ్యంలో క్లబ్ సభ్యులు జిందా సిపారస్సు మేరకు ఆ చిన్నారి వైద్య చికిత్స నిమిత్తం తల్లిదండ్రులకు రూ.20లు ఆర్థిక సహాయం లయన్స్ క్లబ్ సభ్యులు అందజేశారు.

## గిరి దర్బార్ కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**



**భద్రాచలం ప్రభాతవార్త :** సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# ఆకట్టుకున్న ఆర్ట్స్ పెయింటింగ్స్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్

## - డాక్టర్ సౌమ్య, సంతోష్, పెయింటింగ్స్‌కు విశేషాదరణ





ఖమ్మం కల్చరల్, జనవరి 11, ప్రభాతవార్త;

స్థానిక పిస్తా హౌస్ లో గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న ఆర్ట్స్ పెయింటింగ్స్ , క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ విశేషంగా ఆకట్టుకుంటుంది. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పెయింటింగ్ ఆర్టిస్టులు వేసిన పెయింటింగ్స్ లను ప్రదర్శనలో ఉంచారు. ముదిగొండ గురుకుల ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ హ్యారీ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎక్స్పోలో డాక్టర్ సౌమ్య, ఇ.సంతోష్ , రామకృష్ణ, ప్రేమ్ కిషోర్, జె .సంతోష్, శశాంక్, హబీబ్,యద్రాజ్ సింగ్, డాక్టర్ జి లతా శ్రీ, స్వాతి, ఏ .ప్రియా, ఎన్ రమాదేవి, లావణ్య, శ్రీలక్ష్మి ౖ, శ్రీనిల, లహరి, ప్రియాంక వేసిన చిత్రాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌమ్య పలు అంశాలపై వేసిన చిత్రాలకు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. స్థానిక న్యూ ఇరా హై స్కూల్లో పాఠశాల విద్యను, న్యూ వేవ్ కళాశాలలో ఇంటర్ విద్యను, ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్, పీజీ మెడిసిన్ విద్యను పూర్తిచేసుకుని ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాక్టర్ సౌమ్య సైక్రియాటిస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తూనే తనకు ఉన్న ఖాళీ సమయంలో తనకు నచ్చిన విధంగా చిత్రాలు గిస్తూ అపురూపమైన చిత్రాలతో ఈ ఎగ్జిబిషన్లో పాల్గొన్నారు. వివిధ అంశాలపై చిన్నతనం నుంచి తనకు ఉన్న జిజ్ఞాసతో చిత్రాలు గీసి అటు వైద్యురాలుగా , ఇటు ఆర్టిస్టుగా తన ప్రతిభను కొనసాగిస్తున్నారు. స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్స్ పార్క్ రెజోనెన్స్ హై స్కూల్లో ఆర్ట్స్, క్రాఫ్ట్ టీచర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సంతోష్ చిన్నప్పటినుంచి తనకు ఉన్న జిజ్ఞాసతో చిత్రాలు గీయడం ప్రత్యేకతను సంతరించుకుంది. పెన్సిల్ తో చిత్రాలు గీయడం దగ్గర నుంచి మొదలుకొని పలు రకాల ప్రక్రియలలో రంగులతో చిత్రాలు వేసి అద్భుతంగా తన ప్రతిభను నిరూపిస్తున్నారు.

# కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడే నాలుగు లేబర్ కోడ్స్ జీవోలను రద్దు చేయాలి

## - టియుసిఐ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

## - టియుసిఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్య పిలుపు




ఖమ్మం అర్బన్, అర్బన్, జనవరి 11(ప్రభాతవార్త):

కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడే నాలుగు లేబర్ కోడ్స్ జీవోలను రద్దు చేయాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జి రామయ్య మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజిస్తూ బీవీ విడుదల చేయడం జరిగింది. ఈ బీవీ ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈనెల జనవరి 18న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరణ చేస్తూ, కార్మిక హక్కులను కాలరాసే విధంగా ,కార్మికుల శ్రమలను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టే విధంగా ఉన్నాయని, వారు అన్నారు, కార్మికుల ప్రయోజనాలకు ఆటంకంగా ఉన్నాయని, సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు, కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న చట్టాలే సరియైన పద్ధతిలో అమలు కాకపోవడంతో, కార్మికులకు కనీస వేతనాలు పొందలేని పరిస్థితిలో ఉన్నారని ఇప్పటికీ కనీస వేతనాలు కార్మికులు అమలకు నోచుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఐడి కార్డులు కూడా లేని పరిస్థితుల్లో కార్మిక వర్గం నేటికీ కొట్టుమిట్టాడుతుందని ఉద్యోగ భద్రత పని గ్యారంటీ శాశ్వత ఉద్యోగాలు లేనటువంటి పరిస్థితులలో కార్మిక వర్గం ఆందోళన చెందుతున్నారని, వారు తెలిపారు. వెనిజులపై అమెరికా అహంకారపు దాడిని ఖండించాలని ఆ దేశా అధ్యక్షుని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు, ఫిబ్రవరి 12న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అఖిలభారత్ స్థాయిలో జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు, ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు సివై పుల్లయ్య ,కే శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, డి శ్రీనివాసరావు,జిల్లా కోశాధికారి ఏ శరత్. తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు గ్రామ అధ్యక్షుడిగా ఆదిమల్ల

చంద్రుగొండ ప్రభాతవార్త :



చంద్రుగొండ మండలం పోకల గూడెం గ్రామ మున్నూరు కాపు గ్రామ అధ్యక్షుడిగా కమిటీ ఏకగ్రీవం గాఆదివారం సాయంత్రం గాజుల సాయమ్మ ఇంటి వద్ద మున్నూరు సంగం అందరు కూర్చొని, చర్చించుకుని,, మున్నూరు కాపు గ్రామ అధ్యక్షుడిగా ఆదిమల్ల సత్యనారాయణ ను ఏకగ్రీవం గా ఎన్నుకొన్నారు. ప్రధాన కార్యదర్శి చిట్టింశెట్టి కృష్ణ ఉ్యపాధ్యక్షులు చిట్టింశెట్టి వెంకట్రామకోశాధికారి గాజుల ప్రసాద్‌సహాయ కార్యదర్శి చిట్టింశెట్టి వెంకటేశ్వర్లుకమిటీ సభ్యులు గా :.చిట్టింశెట్టి కృష్ణ్య.ఆదిమల్ల ప్రసాద్.గాజుల వెంకటేష్ .సాధుల మధు .సూరి ప్రభాకర్ .సాంబారు చిన్న భద్రగ్యాజుల వెంకటేష్ చిట్టింశెట్టి సతీష్.కందికొండ నరేష్.ఆదిమల్ల సురేష్ .చిట్టింశెట్టి ప్రవీణ్ ఎన్నుకున్నట్లు వారి తెలిపారు నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు ఆది మల్ల సత్యనారాయణ ను శాలువాలతో ఘనంగా సన్మానించినారుఈ సందర్భంగా ఆదిమల్ల సత్యనారాయణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో గ్రామ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సభ్యులందరకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు సంఘం లో ఎవరు ఏ సమస్య వచ్చిన పరిష్కరించే అందుకు కృషి చేస్తా అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నుండి మున్నూరు కాపు సంఘానికి రావలసిన సంక్షేమ పథకాలు కానీ ఏమైనా సరే అందరికీ అందేలా చూస్తానని తెలిపారు.

# సాంప్రదాయ లోగిళ్ళులు రంగవల్లులు

## - మధిరలో ముగ్గుల పోటీల కార్యక్రమంలో నందిని

మధిర జనవరి 11 ప్రభాతవార్త:




తెలుగు ప్రజల సంస్కృతిని సంప్రదాయాలకు లోగిళ్లలో రంగవల్లులు ప్రత్యేక శోభగా నిలుస్తున్నాయని అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లు నందిని విక్రమార్క అన్నారు. ఆదివారం నగర పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో మధిర సేవాసమితి అధ్యక్షుడు పల్లపోతుల ప్రసాదరావు నేతృత్వంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్ద ఎత్తున పట్టణంతోపాటు వివిధ ప్రాంతాల నుండి మహిళలు యువతులు ఈ పోటీలలో పాల్గొని రంగురంగుల ముగ్గులను వివిధ విశ్లేషణాత్మక అంశాలను, సామాజిక సేవ స్లోగన్లను ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రస్ఫుటపరిచేలా ముగ్గులను వేశారు. ముగ్గులను పరిశీలించిన నందిని అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణమహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు మధిర సేవాసమితి ఆధ్వర్యంలో 25 సంవత్సరాలుగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మండల పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ చావా వేణు శివాలయం మాజీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు మాజీ కౌన్సిలర్ కొన దనికుమార్, మహిళ నాయకురాలు బహాటంవనజ, యూత్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, చక్రి జహంగీర్ సమితి సభ్యులు మువ్వా రామకృష్ణ, లింగంపల్లి అప్పారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్

## - అనాథ శవానికి అంత్యక్రియలు

ఖమ్మం జనవరి 11, ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ఏరియాలో భిక్షాటన చేసే వృద్ధుడు రోడ్డు వెంట మృతి చెందడాని స్థానికులు బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలుకు ఆదివారం సమాచారం ఇచ్చారు. దింతో ట్రస్ట్ బృందం ఘటన స్థలానికి వెళ్లి వృద్ధుడికికుటింబికులు ఎవరు లేరని తెలుసుకుని స్థానికుల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్నేరు ప్రకాష్ నగర్ లో ఉన్న వైకుంఠ దామంలో ట్రస్ట్ సొంత ఖర్చులతో అనాథ శవానికి అంత్యయక్రియలు చేసి ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ట్రస్ట్ కు అభినందనలు తెలియజేశారు.అంత్యయక్రియలు జరిపిన వారిలో ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు, సభ్యులు సిహెచ్. ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, గట్టి కొండ చుక్కయ్య, సీతారాములు, గురవయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐలయ్యకు తెలుగు సాహిత్య మంజరి జాతీయ పురస్కారం

ఖమ్మం, కల్చరల్ జనవరి 11 ప్రభాతవార్త:



ఖమ్మం చెందిన రచయిపంజాల ఐలయ్యకు తెలుగు సాహిత్య మంజరి జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆదివారం భద్రాచలం సీతారామ కమ్మ సేవ సత్రం లో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు తాళ్లూరి పంచాక్షరయ్య, బూసి రెడ్డి శంకర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది జి.జగదీశ్వరరావు ప్రసాద్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ధనాసి ఉషారాణి, మేనేజింగ్ డైరెక్టర్ యు వి రత్నం వి డి ఎం ప్రసాద్, చేతుల మీదుగా పంజాల ఐలయ్యకు తెలుగు సాహిత్య మంజరి జాతీయ పురస్కారం అందజేశారు. ఖమ్మం రచయితలు కళాకారులు ఉద్యోగులు పలువురు ఐలయ్యకు అవార్డు అందజేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు.

# సిఎస్ఆర్ సమ్మిట్‌కు జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం

## – ఆహ్వాన పత్రికను అందజేసిన ఐటీసీ యాజమాన్యం

**భద్రాచలం ప్రభాతవార్త** : ఈ నెల 27న భద్రాచలంలో జరగబోతున్న దక్షిణ భారత సి ఎస్ ఆర్ సమ్మిట్ – టైనీ లూప్ కార్యక్రమానికి దక్షిణ భారత సి ఎస్ ఆర్ సమ్మిట్ ఎగ్జిబిటర్ల విభాగానికి సభ్యుడిగా ఉన్న సుమంత్ వల్లాలతో కలిసి ఐటీసీ సంస్థలో జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ శ్యామ్ కిరణ్ కు సంబంధించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమ్మిట్ కార్యక్రమాలు మరియు అనుబంధ కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా ఐటిసి యాజమాన్యం తరఫున జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి డీజీఎం చంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.






## సిపిఐ, ప్రజా సంఘాల్లో చేరిన యువత

**- కండువాలు కప్పి ఆహ్వానించిన షాబీర్ పాషా**

**కొత్తగూడెం, జనవరి 11 ప్రభాతవార్త:**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్కు చెందిన పలువురు యువకులు పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పెద్దఎత్తున సిపిఐ, ప్రజా సంఘాల్లో చేరారు. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దాసరి సంధ్య అధ్యక్షతన జరిగిన ఈ చేరికల్లో బి సాయి, పొన్నం అరుణ్, తాటిపాముల హరికృష్ణ, సందెల పవన్, కోరి నరేష్, మనోజ్ఎస్కె ఇర్ఫాన్ సందీప్, బబ్లూ, త్రినాధ్, యువసాయి రాజ్, కోరి శరత్ల నేతృత్వంలో సుమారు 50 మంది ఉన్నారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దరి చేరుతున్నాయని, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు ఒసుకుపోతున్నాయని చెప్పారు. యువత పెద్ద ఎత్తున ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని సూచించారు. రానున్న కార్పోరేషన్ మున్సిపాలిటీ



ఎన్నికల్లో పార్టీవిజయానికి పాటుపడాలని సూచించారు. ఈ వందేళ్ల కమ్యూనిస్టుపార్టీలో యువత సభ్యులుగా ఉండటం అదృష్టమని, దేశంలో ఎన్నో పార్టీలు వుట్టి కనుమరుగైనా సిపిఐ నేటికీ ప్రజా క్షేత్రంలో మనగలుగుతుందని, రాబోయే వందేళ్లు కూడా ప్రజలతో మమేకమైన ఉంటుందన్నారు. ఈనెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభకు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని, ఐదు లక్షల మందితో జరిగే ఈ సభకు ప్రపంచ దేశాల నుండి పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరువుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు...

**కొత్తగూడెం టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 49వ డివిజన్లో మంత్రి పొంగులేటి సూచనలతో పార్లమెంట్ సభ్యులు రామసాయం రఘురాం రెడ్డి ఆశీస్సులతో అంగరంగ వైభవంగా మహిళా మణుల ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల పాసి, పుల్లూరి కుమార్, మోహన్ రెడ్డి, ముంత మల్ల నరేష్. నరసయ్య. బెజ్జంకి సత్తి. హీరయ్య. పుష్పలత. పట్నం కల. మంద చంద్రకళ. న్యాయ నిర్ణయితలుగా జోగు రమాదేవి వ్యవహరించారు.




## మంత్రి క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో నేడు ముగ్గుల పోటీలు...

**- బహుమతులు అందించనున్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం**

**కొత్తగూడెం టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ కాంగ్రెస్, రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం కొత్తగూడెం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 3 గంటల నుండి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్టు భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్న తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్ ల నుండి మహిళలు పాల్గొంటారని, విజేతలకు రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి బహుమతులు అందిస్తారని వారు తెలిపారు. మొదటి బహుమతి రూ. 30,000, ద్వితీయ బహుమతి రూ.25,000, మూడవ బహుమతి రూ.20,000, నాల్గవ బహుమతి రూ. 15,000, ఐదవ బహుమతి రూ.10,000, కన్సోలేషన్ బహుమతులు (ఐదుగురికి) రూ. 5,000 ఇవ్వనున్నామన్నారు. ఇవే కాక ముగ్గుల పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే వారు సొంతంగా ముగ్గులు, రంగులు తెచ్చుకోవాలని, కేవలం 1 గంటలోనే ముగ్గు వేయాలని విజేతల ప్రకటన అంతిమ నిర్ణయం జడ్జి లదే నని తెలిపారు. ఇప్పటికే ఈ పోటీలకు పేర్లను నమోదు చేసుకుంటున్నారు. పోటీల ప్రారంభ సమయానికి ముందు వరకు కూడా పేర్లను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. వివరాలకు ఈ కింద ఉన్న నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, ఓబీసీ వెంకట్ యాదవ్, మహిళ నాయకురాళ్లు ఆకునూరి సుప్రియ, హైమావతి, రమాదేవి, పుష్పలత, అమడగాని రాజకుమారి, రుక్మిణి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

**- నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు**

**- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 11:**



అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్సా రమేష్ స్వగృహంలో ఆదివారం జరిగిన దైవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గ్రామస్తులు, మహిళలు, నాయకులు ఎమ్మెల్యే వద్దకు వచ్చి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పైలట్ ప్రాజెక్టు కింద గ్రామానికి మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణ పురోగతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైరా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్కృతి, సాంప్రదాయ రీతిన సంక్రాంతి వేడుకను పిల్లలు, పెద్దలు కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇల్లు రాలేదని ఎవరూ బాధపడవద్దని సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత తనదేనని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ లింక్ కాల్వల నిర్మాణ పనుల పూర్తితో పాటు, ఈ ప్రాంతంలో సాగునీటికి గోదావరి జలాలను వీలైనంత త్వరగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు. గ్రామాల్లోని అంతర్గత రహదారులు, వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు రోడ్ల నిర్మాణాల కోసం ప్రత్యేక ప్రణాళికతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తిగా నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, సర్పంచులు బానోతు మంగులాల్, చింత జగన్నాథం, కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరు మధుసూదన్ రావు, రామిశెట్టి రాంబాబు, బానోతు హతీరాం, ఉసికల వెంకటేశ్వర్లు, కంచర్ల సూర్యప్రకాశరావు, గోపు రామకృష్ణ, ఉసికల నరసింహారావు, మెంతుల కృష్ణ, దుద్దుకూరు సుమంత్, బాలాజీ, మల్కం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్. శీతాకాల శిబిరాన్ని సందర్శించిన ప్రొఫెసర్

**కొత్తగూడెం, జనవరి 11 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని వివేకవర్ధిని డిగ్రీ , పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్. శీతాకాల శిబిరాన్ని ఆదివారం నాడు కాకతీయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ సందర్శించారు. వాలంటీర్లకు సేవాభావం యొక్క నిర్వచనాన్ని వివరిస్తూ, దేశాభివృద్ధిలో సేవా దృక్పథం కీలకమని ఆయన పేర్కొన్నారు. వాలంటీర్లు గ్రామ ప్రజలతో కలిసి మెలిసి ఉంటూ, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లో బాల్య వివాహాలను నిరోధించాలని, ప్రజల్లో సామాజిక చైతన్యం తీసుకురావాలని వాలంటీర్లకు సూచించారు. విద్యతో పాటు విద్యార్థులు పలు నైపుణ్యాలను నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. వాలంటీర్లు ఖివికసిత్ భారత్ఖి నిర్మాణానికి వెన్నెముకలా నిలవాలని కోరారు. ఈ శిబిరంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి, ఇళ్ల నంబర్లను గోడల మీద లేదా తలుపుల మీద స్పష్టంగా రాశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఈసం నారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్.ఎస్.ఎస్. కన్వీనర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, వివేకవర్ధిని కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. సతీష్, డీన్ సాయికృష్ణ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. మల్లేష్, ఇన్చార్జ్ హరీష్, పెద్ద సంఖ్యలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి

**- పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 11:** సంక్రాంతి పండుగ వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా, సురక్షి తంగా జరుపుకోవాలని జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావతి రవి ఆకాంక్షి ంచారు. ముందుగా మండల ప్రజలకు ఎస్సై సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండుగల సమయాల్లో ప్రతి ఒక్కరూ కనీస జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇళ్లకు తాళాలు వేసి బంధువుల ఇళ్లకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పండగల సమయంలో వాహనాలపై దూరప్రాంతాలకు ప్రయాణం చేసే సమయంలో కచ్చితంగా నిబంధనలు పాటించాలని కోరారు. ఈ సమయంలో రోడ్లపై వాహనాల రాకపోకలు కూడా ఎక్కువగా ఉంటాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. కోడి పందాలు, పేకాట వంటి విషయాల్లో పోలీస్ శాఖ నిఘా ఉంటుందని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా గాలిపటాలను ఎగురవేసేందుకు చైనా మాంజాను వాడటం ప్రమాదకరమనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. వ్యాపారులు ఎవరైనా చైనా మాంజాను అమ్మినట్లు తెలిస్తే కేసు నమోదు చేయటం జరుగుతుందని తెలిపారు. మకర సంక్రాంతి ఉత్సవ వేడుకలను కుటుంబ సమేతంగా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## మంచినీరు - పారిశుద్ధ్య పనులపై గ్రామపంచాయతీ కార్యదర్శి ఆకస్మిక తనిఖీలు

బోనకల్, ప్రభాతవార్త:

బోనకల్ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య పనులను గ్రామపంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి దగ్గరుండి పరిశీలించారు. గ్రామంలో తాగునీరు నిరంతరంగా అందుతోందా, మిషన్ భగీరథ పైప్‌లైన్లు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణ,



పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. దీంతోపాటు నర్సరీ పనులను కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా శుభ్రత చర్యలు మరింత మెరుగుపరచాలని సంబంధిత పారిశుద్ధ్య సిబ్బందికి ఆమె సూచనలు ఇచ్చారు.




## మజీద్ ప్రారంభోత్సవ ధార్మిక బహిరంగ సభ విజయవంతం

**- ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా**

బోనకల్, ప్రభాతవార్త :

ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు షేక్ మోలానా ముజాహిద్ మరియు షేక్ హుస్సేన్ సాహెబ్ గార్ల ఆధ్వర్యంలో ముష్టికుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మస్జిద్ ప్రారంభోత్సవ సందర్భంగా నిర్వహించిన ధార్మిక బహిరంగ సభ పూర్తిస్థాయిలో విజయవంత అయినదని మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా అన్నారు. ఈ ధార్మిక సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన హాజరత్ మోలానా రిజ్వా నుద్దీన్ సాహెబ్ మారుఫి, షేకుల్ హదీస్ జామియా ఇస్లామియా ఇషాతుల్ ఉలూమ్ అక్కల్కోవామహారాష్ట్ర మాట్లాడుతూ




ఇస్లాంలో మసీద్ ప్రాముఖ్యతను వివరిస్తూ , వారి తల్లిదండ్రులు పేరున మసీద్ నిర్మాణం చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ గారిని ప్రశంసించారు. మరొక అతిథి తెలుగు ప్రసంగికులు హాజరత్ మోలానా అబ్దుల్ ముస్తాన్ సాహెబ్, నాజిన్ జామియా అతి కుర్రహ్మాన్ లిల్ బనాత్ అమరావతి ఏపీ మాట్లాడుతూ మజీద్ ముస్లింల సామూహిక బాధ్యతల గురించి వివరిస్తూ ముస్లిం ఐక్య సంఘం చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ గౌసుద్దీన్, సెంట్రల్ కమిటీ సభ్యులు షేక్ జానీ మియా మజీద్ కమిటీ సభ్యులు షరీఫ్, మండల కమిటీ సభ్యులు షాజహాన్, రఫీ, డాక్టర్ హసన్, చాంద్ సాహెబ్,ముస్తఫా, షైన్ స్కూల్ డైరెక్టర్ లాల్ మహమ్మద్ , శుకుర్ ఇబ్రాహీం, తదిరులు పాల్గొన్నారు.

## తూకాల్లో తేడాలుంటే కఠిన చర్యలు

**- తూనికల కొలతల శాఖ అధికారుల విస్తృత తనిఖీలు**

**- పాల్గొన్న మధిర ఇన్స్పెక్టర్ సుభాష్...**

మధిర జనవరి 11 ప్రభాతవార్త :





తూనికలు కొలతల్లో తేడాలు ఉంటే చట్ట పరిధిలో కఠినంగా చర్యలు తీసుకుంటామని తూనికలు కొలతల శాఖ మధిర ఇన్స్పెక్టర్ కే. సుభాష్ హెచ్చరించారు. ఆదివారం మధిర పట్టణంలో మాంసం దుకాణాలు కూరగాయల దుకాణాలు వర్తక వ్యాపారాలు దుకాణ సముదాయాలు చేపల మార్కెట్లో పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలకు సిబ్బందితో సహా వెళ్లిన ఆయన ఆయా దుకాణాలలో తూకాల కోసం ఏర్పాటుచేసిన డిజిటల్ ఖాటా లను చట్టబద్ధంగా ధ్రువీకరించిన బరువులతో తనిఖీలు చేశారు. చేపల వ్యాపారులు కొంతమంది ఇప్పటికీ త్రాసు(కాటా తరాజు) ను ఉపయోగించడం గుర్తించిన ఆయన తూకాలలో తేడాలకు ఆస్కారం ఉండే త్రాసులను ఉపయోగించరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలలో కాంటాలకు స్టాంపింగ్ లేకపోవడంతో 10 దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేసి జరిమాణాలు వేసినట్లు తెలిపారు. తూనికలు కొలతల శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన లైసెన్సుడు వేయింగ్ మిషన్ల అమ్మకపు దారుల ద్వారానే కాటాలను కొనుగోలు చేయాలని, నిబంధనలకు అనుగుణంగా సీల్, స్టాంపింగ్ వేయించి వినియోగించాలని తెలిపారు. అలాగే వస్తు విక్రయాలకు సంబంధించి తప్పనిసరిగా ప్రతి వర్తకులు వ్యాపారి నిబంధనలను అమలు చేయాలని కంపెనీలు ఇచ్చే ధరలు ఇతర ఇన్వాయిస్ బిల్లులను తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. తూనికలు కొలతల్లో వస్తువిక్రయాలలో తేడాలను గమనించి తప్పనిసరిగా సదరు వ్యాపారస్తునిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలలో ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ సంక్రాంతి సంబరాలు

**బోనకల్, ప్రభాతవార్త :** స్థానిక షైన్ హై స్కూల్ లో శనివారం సంక్రాంతి



సంబరాలు చాలా ఘనంగా జరిగాయి... విద్యార్థుల హరిదాసు, గోదాదేవి, రైతు,వేశాదారణాలతో పాటు సాంప్రదాయ దుస్తులతో అందరిని



అలరించారు... చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. భోగిమంటల తో పాటు, సంక్రాంతి పండుగను సూచించేలా వరి నాట్లు వేయడం, వరి కోత,వరి పంట నూర్పడం,వడ్లు దంచడం వంటి పనులను చిన్నారులు కళ్ళకు కట్టినట్లు చూపించారు.తదుపరి విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...

## జనవరి 18న ఖమ్మంలో సిపిఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- బోనకల్ మండలంలో ప్రచార జాత ప్రారంభం**

**బోనకల్, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఖమ్మం నగరంలో లక్షల మందితో సిపిఐ వందేళ్ళ భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు తెలియజేశారు... 18 వ తారీకు జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం కోరుతూ బ్రాహ్మణపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు కొంగర అప్పయ్య స్తూపం వద్ద నుండి మండలంలో ప్రచార జాత సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బత్తినేని నీరజ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించిందని ఆనాటి నుండి నేటి వరకు ప్రజల హక్కుల కొరకు అలుపెరగని పోరాటాలు నిర్వహించిందన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని నదించిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. పార్టీ ఆవిర్భవించిన మూడు నెలలకే బ్రిటిష్ వారు నిషేధం విధించారంటే ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి ఎంత వ్యతిరేకంగా పోరాటం చేసిందో గ్రహించాలన్నారు. 100 సంవత్సరాల కాలంలో భారతదేశంలో కార్మిక, శ్రామిక, రైతాంగ విద్యార్థి యువజన సమస్యలపై అలుపెరుగని పోరాటం గావించిందన్నారు. భూమికోసం భుక్తి కోసం నిజం నిరంకుశ పాలనను గద్ద దింపడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,000 మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను భూమిని పంచిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. బోనకల్ మండలంలో కూడా రాపల్లి బ్రాహ్మణపల్లి కలకోట రాయన్నపేట మోటమర్రి ఆలపాడు తదితర గ్రామాలలో భూ పంపిణీ సిపిఐ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. నాటి అమరుల త్యాగఫలంతోనే ప్రస్తుతం మనం అనుభవిస్తున్న హక్కులు మనకు వచ్చాయన్న విషయాన్ని




మరిచిపోకూడదన్నారు.. ఇదే సందర్భంలో భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి తెలంగాణ సాయుధరైతంగా పోరాటానికి ఆవగింజంత కూడా సంబంధంలేని బిజెపి వారు చరిత్రలను వక్రీకరించి మాట్లాడటం సబబు కాదన్నారు. నిజాన్ని కూడా ప్రచారంలో ఉంచాల్సిన అవసరం ప్రస్తుతం ఏర్పడిందని లేనిపక్షంలో బిజెపి వారు చెప్పే అబద్ధపు చరిత్రనే ప్రస్తుత యువత నిజమని నమ్మే ప్రమాదం ఉందన్నారు. జనవరి 18న ఖమ్మం నగరంలోని ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే సిపిఐ వందేళ్ళ భారీ బహిరంగ సభను పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల కార్యవర్గ సభ్యులు పారుపల్లి నరసింహారావు, మాతంగి శ్రీనివాసరావు, వంగాల నరసింహ, కాంగ్రెస్ పార్టీ బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దప్రోలు సైదులు, సిపిఎం పార్టీ గ్రామ నాయకులు మందడపు రామారావు, బ్రాహ్మణపల్లి ఉపసర్పంచ్ ఏలూరు రమేష్ ,సిపిఐ బోనకల్ మండల సమితి సభ్యులు మదుపల్లి వెంకటేశ్వర్లు, కొంగర కృష్ణయ్య, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి గుడిదే కృష్ణ , సహాయ కార్యదర్శి చావా గోపాల కృష్ణ, గ్రామ సీనియర్ నాయకులు వాసిరెడ్డి పురుషోత్తం , గుడిదే నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు వితరణ చేసిన భాగం ఫౌండేషన్

బోనకల్, ప్రభాతవార్త:

భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ తమ సేవా కార్యక్రమాలలో భాగంగా 12 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను ఆదివారం రాయన్నపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరరావు కి వితరణగా అందజేశారు.ఇటీవల15 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను గోవిందాపురం (ఏ) గ్రామ దేవాలయాలలో అమర్చేందుకు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ నూతన సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రామాలలో యువత పలువురికి ఆదర్శంగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్, చావా నాగేశ్వరరావు, ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ, కావూరి వెంకటరావు, పూర్ణచంద్, మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, గోవిందాపురం ఏ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగం పాపారావు,ఇసరం గోపి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిస్కారంలో "వార్త" ప్రముఖ పాత్ర...

**- క్యాలెండర్ను ఆవిష్కరించిన డాక్టర్ బీఎస్ రావు**

**కొత్తగూడెం, జనవరి 11 ప్రభాతవార్త:**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ కథనాల ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ వాటి పరిష్కారంలో వార్తాపత్రిక ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ, ప్రముఖ ఈఎన్టి వైద్యులు బీఎస్ రావు అన్నారు. వార్తా దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ను ఆయన చేతుల మీదగా ఆవిష్కరించారు. ఆదివారం కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఏరియా లోని తన ఆస్పత్రిలో క్యాలెండర్ను ఆవిష్కరించి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం సంచలనాత్మక కథనాలను ప్రచురిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తమ కథనాల ద్వారా ఏకరువు పెడుతున్న పత్రిక యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్ పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తుల కిటకిట...







**పాల్వంచ టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:**
మండలంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఆదివారం భక్తులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు. దింతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. కార్తీకమాసం సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్ధప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి పర్యవేక్షి ంచారు.

# పేదల కష్టాలు, కన్నీళ్లు గుర్తించేది ఎర్ర జెండానే

**- సిపిఐలో 167 కుటుంబాలు చేరిక...**

**- పాల్వంచ బస్తీల అభివృద్ధి సిపిఐ కార్పొరేటర్లతోనే సాధ్యం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**పాల్వంచ టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:**
పేదల కష్టాలు, కన్నీళ్లు గుర్తించేది ఎర్ర జెండానే అని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని శ్రీనివాస బంజారా కాలనీ లో సిపిఐ, ప్రజాసంఘాలో 167 కుటుంబాలు చేరారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన చేరికల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సిపిఐలో చేరిన వారికి కండవ లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే సిపిఐ జానాధారణ పొందుతుందని అన్నారు. పాల్వంచ బస్తీల అభివృద్ధి సిపిఐ తోనే సాధ్యంనీ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరం కోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిస్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. స్థానిక శాసనసభసభ్యులు కూనంనేని



సాంబశివరావు పాల్వంచ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చూపిస్తున్నారని, మరింత అభివృద్ధి చేసుకోవటానికి ప్రత్యేక గ్రాంట్లు కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారని తలిపారు. గత 20 సంవత్సరాలుగా ఎన్నికలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాల్వంచను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్పోరేషన్ ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుదే అని అన్నారు. ..ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, డీ సుధాకర్, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, రెహమాన్, బీవీ సత్యనారాయణ, ఆదినారాయణ, నాగమణి, కరీం, ఆలకుంట శోభన్, సిలువేరు చంద్రకళ, అశు బత్తుల రాణి, కమ్మ చెచ్చు రాంబాబు, ఎస్.కె రహీం, మద్దినేని పద్మ, మేల శ్రీను, నారా పోగు నాగరాజు, జెడ్ పెట్ మహాలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:** పాత పాల్వంచలో ఇటీవల మరణించిన వ్యాపారి మేడిచర్ల శ్రీనివాసరావు మృతి పట్ల రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. ఆదివారం పాల్వంచలో జరిగిన పలు అశుభకార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనారోగ్యంతో మృతి చెందిన మేడిచర్ల శ్రీనివాసరావు మృతదేహానికి కొత్వాల నివాళులు అర్పించారు. అలాగే పాల్వంచ గట్టాయిగూడెం విద్యుత్ కాలనీలో అనారోగ్యంతో మరణించిన ముదిగొండ కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. పాల్వంచ ఒడ్డుగూడెం



ప్రాంతానికి చెందిన చిట్యాల రాందాస్ యాదవ్ దశదినకర్మల్లో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ ఎర్రం శెట్టి ముత్తయ్య, చింతలపూడి రాజశేఖర్, పైడిపల్లి మహేష్, వై వెంకటేశ్వరరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి...

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి**

**కొత్తగూడెం టౌన్, జనవరి 11 ప్రభాతవార్త:**



తెలంగాణరాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామా సహాయం రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో నిర్వహించే ముగ్గుల పోటీలలో ప్రతి ఒక్క మహిళలు పాల్కొని విజయవంతం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి, కనుకుంట్ల కుమార్ పిలుపు నిచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గం ప్రకాశం స్టేడియం లో నిర్వహించే ముగ్గుల పోటీలలో ప్రతి ఒక మహిళలు పాల్గొని విజవంతం చేయాలని కోరారు. కొత్తగూడెం బూడిదగడ్డ లోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కనుకుంట్ల నివాసం లో ఇతర కాంగ్రెస్ నేతలతో కలిసి ముగ్గుల పోటీ పోస్టర్లను ఆవిష్కరించారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించన్నునా విధానాలను కాంగ్రెస్ నేతలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.ఏ. రజాక్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎం.డి. గౌస్ పాషా, కనుకుంట్ల వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, మదా శ్రీరాములు, సోమిరెడ్డి, ఎండీ. పాషా భాయ్, ఎం.డి.అక్బర్, మున్నా, షేర్, ఏసు రత్నం, , బసాబోయిన శాంతి, భారతి, దుర్గ. లత, సమ్మయ్య, అనూష, మాదాసు, మమత, రాజేశ్వరి, భాసీద్ ఖాన్, ఈసం. సుశీలపాల్కొన్నారు.



# దివ్యాంగ కుటుంబానికి నిత్యావసరాలు అందజేత

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:**
ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్ జీ ఎఫ్) ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీలోని గీతా ఆశ్రమం సమీపంలో ఉన్న కృష్ణ కుమారి దివ్యాంగ కుటుంబానికి ఆదివారం వారికి నిత్యవసరాలు, దుస్తులు, నగదు సహాయం గా అందించడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్జిఎఫ్ ఉమెన్స్ గిల్డ్ అధ్యక్షురాలుడాక్టర్ నూరి మేహరున్నిసా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఉమెన్స్ గిల్డ్ ఫౌండర్ లోగాని జ్యోతి రాణి, జిల్లా ప్రతినిధులు జరీనా బీ,కళ్యాణి, అంజలి, కళావతి, ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.






## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**ఖమ్మం జనవరి 11, ప్రభాతవార్త:**

వడ్డే ఓబన్న జయంతి వేడుకలు కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో ఐడీఓసీ మీటింగ్ హాల్ లోఈ కార్యక్రమాన్ని అదనపు జిల్లా కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి, వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఖమ్మం సిబ్బంది , బీసీ సంఘ నాయకుల సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.శ్రీనివాస్ రెడ్డి , అదనపు జిల్లా కలెక్టర్ శ్రీజ , (ట్రైనీ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి), ఐ.గ్రేసమ్మ (సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి), డి.వెంగళరావు (సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి), ఎం. చంద్రశేఖర్ గారు (ఏఓ) జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వల్లెపు



సోమరాజు ఛైర్మన్, బత్తుల వీరబాబు సభాధ్యక్షులు, డేరంగుల బ్రహ్మం ఆహ్వాన సంఘ అధ్యక్షులు, నర్రా మల్లయ్య , ఆహ్వాన సంఘ అధ్యక్షులు, కె.వెంకటేశ్వర్లు ఆహ్వాన సంఘ అధ్యక్షులు, గుండాల (ఆర్.జె.సి) కృష్ణ , వడ్డెర సంఘాల నాయకులు కుంచపు లింగయ్య , టి.మల్లయ్య , కె.కుమార్ , జి.వెంకటేశ్వర రావు , వి.వెంకట నారాయణ , సి.వెంకటేశ్వర రావు , బి.నాగేశ్వర రావు,నాగబాబు, కె.వెంకన్న , హరి , డి.వెంకన్న , నాగేంద్ర రావు , బి.ప్రసాద్ , శ్రీను , నెహ్రూ , పి.వెంకటరమణ , నాగరాజు , మేకల సుగుణ రావు, జ్యోతి బోసు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

**ఖమ్మం జనవరి 11, ప్రభాతవార్త:**

జిల్లాలో మొదటిసారిగా స్విమ్మర్స్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయి, ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రిజిస్ట్రేషన్ నెంబర్ 2 ఆఫ్ 2026 పేరిట ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు జరిగింది.ఈ కమిటీ కి నూతన అధ్యక్షుడిగా కోదాటి గిరి,గౌరవ అధ్యక్షులుగా సిరిపురపు బుజ్జి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనకంచి వీరభద్రం, ప్రధాన కార్యదర్శి గా మందపల్లి లక్ష్మణ్, కోశాధికారి గా క్రిష్ణసాగరపు వాసు,గౌరవ సలహాదారులు గా కనకం జనార్ధన్ రావు, కళ్యాణం కృష్ణయ్య,బోజెడ్ల ప్రభాకర్, ఆర్గానిక్ రాంరెడ్డి,కమర్తపు గోపాలరావు, బోడేపూడి నాగేశ్వరరావు,గాదే లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు గా కొల్లు మాధవరావు, సీతారాములు, బొజ్జా ప్రసాద్, బొక్కా రాంరెడ్డి,సూదగాని సురేందర్, పోటు శరత్,ఆవుల కృష్ణమోహన్, జాయింట్ సెక్రటరీలుగా ఎడ్లపల్లి రమేష్, తూము శ్రీనివాస్ రావు, షేక్ జానీమియా,ఏపూరి దామోదర్ రావు, బోయిన విశ్వనాధం,మీరా సాహెబ్,ఆర్గానైజింగ్ సెక్రటరీలుగా వెల్లంపల్లి వెంకట్రావు, గొర్రెపాటి మోహన్ రావు, తాళ్లూరి శ్రీను, చల్లగుండ్ల



వెంకటేశ్వరరావు,పోశం అప్పారావు, సి.హెచ్.నర్సింహారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పది మంది మొత్తం నలభై ఐదు మంది సభ్యులతో కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వేసవికాలంలో పిల్లకు ఉచితంగా మున్నేరు లో ఈత నేర్పడం, నీటి ప్రమాదల నుండి రక్షణ పొందడానికి ఈత పట్ల ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరికీ సంవత్సరం పొడవునా ఉచితంగా మున్నేరు లో ఈత నేర్పడం తమ అసోసియేషన్ ప్రధమ కర్తవ్యం అని నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన కోదాటి గిరి తెలిపారు.పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా తీసుకుంటామని మొక్కలు పెంపకం చేపడతామని, మున్నేరు లో డ్రైనేజీ వాటర్ కలవకుండా,కాలష్య నివారణ చర్యలను ప్రభుత్వం తీసుకునేలా తమవైపు నుండి తగిన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.మున్నేరుకు ఇరువైపులా కరకట్ట నిర్మిస్తున్న సందర్భంగా గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర కరకట్టకు రెండు వైపులా మెట్లు నిర్మించాలని, మహిళా స్విమ్మర్స్ కు ప్రత్యేక గదులు దుస్తులు మార్చుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు.

## కవితా సంకలనం "నూరేళ్ల అరుణ కేతనం"

### – నేడు సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా ఆవిష్కరణ

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల భాగంగా సిద్ధమైన 'నూరేళ్ల అరుణ కేతనం' కవితా సంకలనం నేడు సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం డిపిఆర్సి భవనంలో ఆవిష్కరించబడనుంది. ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆవిష్కర్తగా హాజరవుతున్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. నవచేతన విజ్ఞాన సమితి సభ్యులు బాగం హేమంతరావు, అభ్యుదయ రచయితల సంఘం నేతలు పల్లేరు వీరస్వామి, రాపోలు సుదర్శన్, కెవిఎల్, అలాగే రచయితలు



సాధనాల వెంకటస్వామినాయుడు, మువ్వా శ్రీనివాసరావు, లెనిన్ శ్రీనివాస్, రౌతురవి, కొంపెల్లి రామయ్య, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, రవి మారుత్, సీతారాం, ప్రసేన్, ఐవి రమణారావు తదితరులు హాజరుకానున్నారు.జిల్లా కవులు రచించిన ఎన్నో కవితలను సంకలనం చేసిన ఈ గ్రంథం శతాబ్దోత్సవాల సృజనాత్మక చరిత్రకు నిదర్శనంగా నిలవనుంది.

## రేజోనెన్స్ శ్రీనివాసనగర్‌లో సంక్రాంతి సంబరాలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 11, ప్రభాతవార్త:**

నందోత్సాహలతో ఖమ్మం శ్రీనివాసనగర్ లోని రెజోనెన్స్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఎంతో ఆనందోత్సాహలతో జరుపుకున్నారు. పాఠశాల అంతా పచ్చటి మామిడి తోరణాలతో ముస్తాబు చేసి గంగిరెద్దుల ఆటపాటలతో ఎంతో సందడిగా సంబరాలు జరిగాయి . ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్స్ ఆఫ్.వి. నాగేంద్రకుమార్, నీలిమా పాఠశాలకు విచ్చేసి సాంప్రదాయ వస్త్రాలతో ఎడ్లబండిపై పాఠశాలలోకి విచ్చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. విద్యార్థులతో డూ డూ బసవన్నలతో ఎంతో సందడిగా




గడిపారు. హరిదాసు సంకీర్తన వింటూ వారికి హరిదాసు అక్షయపాత్రను ధాన్యలతో నింపారు, సంక్రాంతి ప్రాముఖ్యతను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి అన్ని తానై అయినవాళ్లకి ధరి చేర్చిన అన్నం

**ఖమ్మం అర్బన్, జనవరి 11(ప్రభాతవార్త):**

అన్నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు వృద్ధురాలికి అన్ని తానై సేవలు చేసి అనంతరం అయిన వాళ్లకు అప్పజెప్పారు. వివరాలకు అయి వివరాలకు వెళితే2023 సంవత్సరం జూలై నెలలో ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు పరిసర ప్రాంతాల్లో 70 సంవత్సరాల గుర్తుతెలియని వృద్ధురాలు తిరుగుచుండగా తల్లంపాడు గ్రామానికి చెందిన గుండ శ్యామ్ సన్ అరే కానిస్టేబుల్ ఇచ్చిన సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ తల్లంపాడు చేరుకొని సదరు వృద్ధురాలను చేరదీసి ఆశ్రమానికి తరలించి వైద్యం చేయించగా ఇటీవల కోలుకొని నా పేరు మధు వెంకటలక్ష్మి మాది లంజకోట గ్రామం అని చెప్పగా ఇంటర్నెట్ ద్వారా సెర్చ్ చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కంభం మండలం అనే సమాచారం తెలియగా ఖమ్మం ఎస్ఐ కి వాట్సాప్ ద్వారా ఈమె ఫోటో ఊరు పేరు



పంపగా అక్కడి పోలీసు వారు కుటుంబ సభ్యుల ఆచూకీ కనుగొని చిన్న కుమారుడి చలవాడి దగ్గర ఇవ్వగా వీడియో కాల్ ద్వారా తల్లిని గుర్తుపట్టి ఆదివారం ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి కుటుంబ సభ్యులు చేరుకుని చిన్న గురవయ్యకు తగిన ఆధార్ కార్డు ఆధారాలు ఇవ్వగా పరిశీలించి అతన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో సాటు సిబ్బంది పాల్గొన్నారు. వారికి కుటుంబ సభ్యులు వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాబోయే కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపి పోటీ

### - టిడిపి జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కూరపాటి

**ఖమ్మం అర్బన్, జనవరి 11 (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జ్ పార్లమెంటరీ ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పాల్గొన్నారు.అనంతరం కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గ్రామ గ్రామాన పట్టణంలో పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు ఎక్కడ వివాదాలకు తావు లేకుండా సజావుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు, ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి జరుపుకోవాలని, భారీ అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుందని అన్నారు, పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం నగరం మొత్తం బైకు ర్యాలీ జరుగుతుందని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, రేపు జరగబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికలలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకే పోటీ ఉంటుందని, మన జాతీయ అధ్యక్షుడు ఏపీ సీఎం నారా చంద్రబాబు, ఆదేశాలతో పోటీ చేయడం జరిగితే ఉత్సాహవంతులైన యువతకు ప్రాధాన్యత ఉంటుందని, అంతవరకు సమయంవ్వనం పాటించాలని అన్నారు,అనంతరం టిడిపి నాయకుడు షేక్ సైదా మృతి చెందిన విషయం తెలుసుకొని. నిమిషం పాటు మోనం పాటించి సమావేశం లోనీ నాయకుల సహకారం తో కలిపి తక్షణసాయంగా 15వేల రూపాయలు సభలోనే మృతుడి భార్య ఖజా భీ కి అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, వనమా వాసు, వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, మందడపు సుధాకర్, అరెం వరలక్ష్మి, రామయ్య, మల్లెంపాటి అప్పారావు, ప్యారిస్ వెంకన్న, గుడెపిన్ని నాగేశ్వరరావు, మందపల్లి కోటేశ్వరరావు, మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, కామ అనిత, మంగమ్మ, లావణ్య, ఝాన్సీ, నున్నా నవీన్, కన్నేటి పృధ్వీ, కూచిపూడి జై, నల్లమల రంజిత్, బ్రహ్మం, 60 డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు రఘునాధపాలెం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ 20వ క్రికెట్ టోర్నీ

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 11:**




అశ్వాపురంలో ఎమ్మార్పీఎస్ 20వ క్రికెట్ టోర్నీ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా టోర్నీ నిర్వాహకులు ఎంఆర్ పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. టోర్నీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బహుమతి ప్రధానదాతలు నల్లగట్ల సత్య ప్రకాష్ ,వల్లె పోగు రమేష్, ములకలపల్లి గోపీనాథ్,లెనిన్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి ప్రధానదాత నల్లగట్ల సత్యప్రకాశ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యంగా ఆహ్లాదకరంగా ఉండటానికి దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్ని నిర్వాహకులను మెచ్చుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్వితీయ బహుమతి ప్రధానదాత ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ ముందుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగను స్మరించుకుంటూ వారి యొక్క వర్గీకరణ ఫలాలతో ఈరోజు ప్రతి యువత అన్ని విద్య, వైద్య,అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని అదేవిధంగా క్రీడల్లో కూడా గొప్ప స్థాయిలో ముందుకు వెళ్లడానికి గ్రామీణ ప్రాంత క్రీడలు ఉపయోగపడతాయని వాటిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా 20వ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న




నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ మాట్లాడుతూ ఈ 20వ క్రికెట్ టోర్నీ మాదిగల గుండె చప్పుడును తెలియపరిచే విధంగా మండలంలోని దాతలు నిర్వాహకులు మాదిగ కులానికి చెందిన వారే కావడం విశేషమని అన్నారు. మాదిగ యువత రిజర్వేషన్లను ఉపయోగించుకొని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ప్రత్యేకించి ఈ 20వ క్రికెట్ టోర్నీ నిర్వహించుకోవడానికి అందరూ ఏకమై టోర్నీని విజయవంతం చేయడానికి సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. టోర్నీని బహుమతి ప్రధాన దాతలు రిబ్బన్ కట్ చేసి టాస్ వేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు కృష్ణ, సురేష్,రామకృష్ణ,శేఖర్, భాస్కర్,నరేష్,సాయి, అంబేద్కర్ యువత జగ్జీవన్ రామ్ కాలనీవాసులు, మండల మాదిగ యువత,గ్రామ ప్రజలు,మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలపై మక్కువ పెంచుకోవాలి

**- వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వర రావు**

**- మణుగూరులో వాసవి క్లబ్ ముగ్గుల పోటీలు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 11:**




అందరూ సంస్కృతి సంప్రదాయాలపై అవగాహనతో పాటు మక్కువ పెంచుకోవాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వర రావు అన్నారు. అయన ఆదివారం మణుగూరు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ అధ్యక్షతన మాంటిసోరి సత్యభాస్కర స్కూల్ ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మణుగూరులో ముగ్గుల పోటీలు నిర్వహించడం




అభినందనీయమని అన్నారు. అనంతరం అయన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలు ప్రథమ బి. అనిత (ఆదర్శ్ నగర్), ద్వితీయ యాకలక్ష్మి (పీవీ కాలనీ), తృతీయ అనిత( మణుగూరు కుమ్మరి బజార్) లకు, ఈ పోటీల్లో పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆర్యవైశ్య మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, బీ టీ పీ ఎస్ సీనియర్ కెమిస్ట్ రమా, దోసపాటి రోజా, భోగినేని వరలక్ష్మి లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కే. గౌరీ శంకర్, సెక్రటరీ కిషోర్, ట్రెజరర్ సూర్యనారాయణ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ కడవెండి విశ్వనాథ గుప్తా, బండారు నరసింహారావు, చిత్తలూరి రమేష్ బాబు, వాసవి క్లబ్స్ జిల్లా జాయింట్ సెక్రెటరీ దింటకుర్తి బ్రహ్మయ్య, క్లబ్స్ జిల్లా అవేర్నెస్ ప్రోగ్రాం ఇంచార్జ్ చిట్టూరి శేషు కుమార్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మణుగూరు దోసపాటి నాగేశ్వరరావు, చిట్టూరి నాగరత్న మణి, కే స్వరాజ్యం, డాక్టర్ దోసపాటి మనీషా పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన మాదారం సర్పంచ్ గంప సుజాత ..

**- మాదారం అభివృద్ధికి సహకరించాలని వినతి**

**ములకలపల్లి జనవరి 11 ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ గంప సుజాత మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం అఖిల పక్ష నాయకులతో కలిసి మంత్రి నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన అనంతరం, గ్రామాభివృద్ధి ధ్యేయంగా ఆమె మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని పలు దీర్ఘకాలిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల నిర్మాణం మరియు ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను



మంజూరు చేసి, మాదారం అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. నాయకుల విన్నపంపై మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్‌లు ముందుండాలని, ప్రభుత్వం తరపున గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు ముదిగొండ రాంబాబు, వాడే నాగరాజు, ఊకంటి రవికుమార్, ఉపసర్పంచ్ నరసింహారావు, ఈర్ల కిరణ్, వేముల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో వాలీబాల్ పోటీలు

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో సోయం నవీన్ కుమార్ మెమోరియల్ వాలీబాల్ పోటీలను ఈనెల 13 14 15 తేదీలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు దుమ్ముగూడెం మండల స్థాయి వాలీబాల్ పోటీలు మూడు రోజులపాటు జరగనున్నాయని ఆసక్తి గలవారు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించి టీం పేరు నమోదు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు టోర్నమెంట్లో విజేతలకు మొదటి బహుమతిగా 15,116 రూపాయలు ద్వితీయ బహుమతిగా 7,516 రూపాయలు తృతీయ బహుమతిగా 3,516 అందించనున్నట్లు వారు తెలిపారు ఆసక్తి గలవారు 7287873437 నెంబర్ కు సంప్రదించి టీం పేరు నమోదు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు




# ఆదివాసీ యువ క్రీడాకారుడికి రాష్ట్ర స్థాయి అవకాశం

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 11:**



మండల పరిధిలోని. ఆమెర్ధ గ్రామం(తెల్లం వారి గుంపుకు) చెందిన ఆదివాసీ ముద్దు బిడ్డ కల్లూరి దీక్షిత్ రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను చాటుకునే అరుదైన అవకాశాన్ని సాధించాడు. గ్రామానికి చెందిన కల్లూరి నరసింహ రావు, వెంకటలక్ష్మి కుమారుడైన దీక్షిత్, కిన్నరసాని సబ్ జూనియర్ స్థాయి ఖోఖో పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి స్టేట్ లెవెల్‌కు ఎంపికయ్యాడు. ఈ నెల 17, 18, 19 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ ఖోఖో పోటీల్లో దీక్షిత్ పాల్గొననున్నారు. చిన్న వయసులోనే క్రీడల్లో నైపుణ్యం సాధిస్తూ, కఠినమైన శిక్షణతో ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణమని గ్రామస్తులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగడం ద్వారా దీక్షిత్ ఎంతోమంది యువతకు ప్రేరణగా నిలుస్తున్నాడు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబర్చి ఆదివాసీ సమాజానికి, అశ్వాపురం మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆదివాసి నాయకులు ఆకాంక్షిస్తున్నారు. దీక్షిత్‌కు గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ, రాష్ట్ర స్థాయిలో విజయవంతంగా నిలవాలని కోరుకుంటున్నారు.

# కమ్మ మహాజన సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**- మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11 :**

మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు కిన్నెర కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలో మొదటి బహుమతి మొరంపూడి దివ్య రూ. 5116, ద్వితీయ బహుమతి తాత ఝాన్సీ కుమారి రూ. 3116, తృతీయా బహుమతి పిన్నమనేని ఉదయశ్రీ రూ. 1116 గెలుపొందినట్లు, ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ అందరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కు ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటి అద్వర్యం లో ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేస్తున్నామని వచ్చే సంవత్సరం నుండి మరికొంత ఎక్కువ మంది పిల్లలకు స్కాలర్ షిప్ లు అందజేయున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమ్మ వారి సేవా సంఘాల మేనేజింగ్ కమిటీ మెంబర్ కంకణాల శివాజీ ,మణుగూరు కమ్మ సేవా సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి వెంకట రాంబాబు , ప్రధాన కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్, కోశాధికారి మానుకొండ ఉమాకర్, గౌరవ సలహాదారులు పుచ్చకాయల శంకర్, వీరపనేని చెన్నకేశవులు, కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు మున్సిపల్ ఎన్నికలకు జనసేన సిద్ధం

ఇల్లందు అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త :



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇల్లందు జనసేన నాయకులు సిద్ధంగా ఉన్నారని జనసేన నాయకులు గాదెపాక వికాస్, మద్ది సాయి కుమార్ తెలిపారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలే అజెండాగా ముందుకు వెళ్లాలని జనసేన పార్టీ నిర్ణయించిందని పేర్కొన్నారు. పట్టణంలో నెలకొన్న తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, నిరుద్యోగం వంటి సమస్యలపై ప్రజల తరఫున గట్టిగా పోరాడతామని స్పష్టం చేశారు. ఇల్లందులో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు యువతను రాజకీయాల్లోకి తీసుకురావడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా నిజాయితీ, పారదర్శక పాలనతో ముందుకు సాగుతామని అన్నారు. అదేవిధంగా, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలో ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకు రావాలని కోరారు. రానున్న ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే పూర్తి స్థాయి కార్యాచరణ ప్రకటించి, పార్టీ శ్రేణులతో కలిసి ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను, బ్రహ్మం, శివ, సుఫియాన్, పండు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రూల్స్‌కు వ్యతిరేకంగా ఫిబ్రవరిలో దేశ వ్యాప్త సమ్మె : టియుసిఐ

ఇల్లందు అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త:



ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం ఆదివారం ఇల్లందు ఎల్లన్న భవనంలో ఆర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే సూర్య పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ లేబర్ కోడ్స్ రూల్స్ కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. జనవరి 18న సుందరయ్య విజ్ఞాన భవనంలో నాలుగు లేబర్ కోడ్స్ రూల్స్ పై జరిగే సదస్సును జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ కోడ్స్ రూల్స్ ను అమలు చేయకుండా శాసనసభ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కేరళలో ముఖ్యమంత్రి ప్రకటించినట్టుగా తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 4 లేబర్ కోడ్స్ రూల్స్ ను అమలు చేయాలని ప్రకటించాలని కోరారు. సింగరేణి మనుగడకు ముప్పు పొంచి ఉన్నదన్నారు. సింగరేణిని పీల్చి పిప్పి చేస్తున్న ప్రభుత్వాలనీఅన్నారు. ఇల్లందులో సింగరేణి కి నూతన గనులు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలనీ కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఉపాధ్యక్షులు గోనెల రమేష్ సహాయ కార్యదర్శి నూప భాస్కర్, పాయం వెంకన్న జిల్లా కమిటీ సభ్యులు మల్లెల వెంకటేశ్వర్లు, రేస్ బోస్ శేషయ్య వేల్పుల రమేష్ కోరం శాంతయ్య వేముల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## "చట్టం భయంతో కాదు.. చైతన్యంతో పాటించాలి"

**- కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ**

ఇల్లందు అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త :



ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇల్లందు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించిన కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ గారు క్యాంప్ నిర్వహణ తీరు పద్ధతిగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హనుమంతులపాడు గ్రామంలోఒక్క క్లిక్ నిరక్ష ్యం జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టవచ్చు" అంటూ సైబర్ నేరాలు, డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు, మద్యం సేవించి వాహనం నడపడం ఒక కుటుంబ భవిష్యత్తుతో చేసే ప్రమాదం", హెల్మెట్ శిక్షకు కాదు.. ప్రాణ రక్షణకు"అని డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తొర్తి జాను సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో డోర్ టు డోర్ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు."అవగాహనే అసలైన ఆయుధం – జాగ్రత్త ఈరోజు.. భద్రత రేపు" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఇరప లక్ష్మయ్య, వెంకటేష్, జ్ఞానదీప్, రవితేజ, నాగార్జున, గరుడాల శ్రీనివాస్, గ్రామ పాలకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథపురంలో ఘనంగా ఉచిత దంత వైద్య శిబిరం

**- శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కుంజ వినోద్**

**- పాల్వంచ ఆసుపత్రి సహకారంతో రోగులకు ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ**

ములకలపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కుంజ వినోద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి పాల్వంచకు చెందిన శ్రీ కాంతి ఆసుపత్రి వారు సాంకేతిక మరియు వైద్య సహకారాన్ని అందించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ కుంజ వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దంత సమస్యలతో బాధపడే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ చైతన్య రోగులకు క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించారు. దంత క్షయం, చిగుళ్ల సమస్యలతో వచ్చిన సుమారు వందలాది మంది గ్రామస్తులకు వైద్య సేవలు అందించడంతో పాటు, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాదెగోని జగదీష్, మరిది నాగు, కోమల్ల దుర్గ ప్రసాద్, రామ్ మోహన్, కూరం రామకృష్ణ, పెనుబల్లి వెంకటేష్, మిడియం నారాయణ, సోయం బోడప్ప, దిబీ రామచారి తదితరులతో పాటు గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు..

ఇల్లందు అర్బన్ జనవరి 11, ప్రభాతవార్త :



స్థానిక ఆమ్ బజార్ లోని ఉమా గణపతి శివాలయం ప్రక్కన గల గ్రంథాలయం ఖాళీ స్థలం లో సంక్రాంతి ఉత్సవలలో భాగం గా ముగ్గుల పోటీలను వాసవి క్లబ్ వాసవి క్లబ్ వనితా క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, ప్రధాన కార్యదర్శి రాచర్ల వాణి, కోశాధికారి సముద్రాల ఉషారాణి ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించడం జరిగినది, ఉదయం నుండే మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని రంగు రంగుల ముగ్గులతో సంక్రాంతి పండుగ గొప్ప తనం ఉట్టిపడేలా ముగ్గులు వేసి ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 106 ఏ గవర్నర్ ప్రొగ. గోల్డెన్ స్టార్ కే.సీ.జీఫ్ చారుగుండ్ల శ్రీనివాసరావు రావు పాల్గొన్నారు. ముగ్గుల న్యాయ నిర్ణేతలుగా ఇల్లందు లోని ప్రముఖ వైద్యులు అయితా సిందూరి, అయితా మాధురి, ప్రియాంక పాల్గొన్నారు. ముగ్గుల ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతులే కాకుండా కన్సలేషన్ బహుమతులు మరియు పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పార్టిసిపేటెడ్ బహుమతులను కూడా ఇవ్వడం జరిగినది. విజేతలు గా మొదటి బహుమతి నాళ్ల నందిని, ద్వితీయ బహుమతి వర్షిణి బేబీ, తృతీయ బహుమతి వి. రమాదేవిలు గెలుపొందారు.

**- పిల్లలకు పతంగుల పంపిణి..**

వాసవి క్లబ్ ఇల్లందు అధ్యక్షుడు కటకం సత్యేందర్, ప్రధాన కార్యదర్శి తీర్దాల నాగరాజు కోశాధికారి బోనగిరి రమేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగులు, దారాలు మరియు బిస్కెట్ పాకెట్స్ పంపిణిని చేసారు ముగ్గుల పోటీ అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని కేరింతల నడుమ పతంగులు తీసుకున్నారు. ముగ్గుల పోటీ తో మహిళలు తరువాత చిన్నారులకు పతంగుల పంపిణి కార్యక్రమాలతో ఉమా గణపతి శివాలయం పండుగ వాతావరణం షోభించుకుంది. ఈ కార్యక్రమం లో ఐ.పీ.సీ ఆఫీసర్ లు అర్వపల్లి రాధకృష్ణ, వ్యామసాని జనార్దన్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ చంద్రుపట్ల రోషయ్య, యెలుగురి మధుబాబు, సైఫా రాజశేఖర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, జోన్ చైర్మన్ బోనగిరి రవికిరణ్, భద్రాచలం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వనమా కిరణ్, కార్యదర్శి సంతోష్ మరియు విజేతలకు బహుమతుల స్పాన్సర్స్ నాగమళ్ళ జయశంకర్, ఓబిలిశెట్టి వెంకటేశ్వర్లు, యాముసాని నవీన్ మరియు వాసవి క్లబ్ సభ్యులు కండె రమేష్, తాటిపల్లి సుబ్బారావు, గౌరిశెట్టి కృష్ణ, జంగాల హరీష్, సముద్రాల నరేష్, అర్వపల్లి రాజేష్, గౌరిశెట్టి విజ్ఞాన్, గందే సురేష్, కొత్తకుండ్ల కుమార్, పుల్లకడ సుబ్బారావు, అర్వపల్లి విజయలక్ష్మి, యెలుగురి జయశ్రీ, కండె సావిత్రి, యెలగందుల కమల, బోనగిరి కల్పన, యాముసాని పావని, ప్రాబోలు స్వాతి, యెలుగురి హేమ, జంగాల రాజి, గౌరిశెట్టి లావణ్య, పొద్దుటూరి సుమ, అర్వపల్లి కుమారి, నాగమళ్ళ సాహితి, గుండా లలిత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు భరోసా భ్రాంతియేనా.?

### నేరు మెదపని ప్రభుత్వం

### వస్తుందా.. రాదా అనే ఆందోళనలో రైతాంగం

*దమ్మపేట, జనవరి 11 ప్రభాతవార్త:*

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామని ప్రకటించిన రైతు భరోసా పథకం రైతులకు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అందకపోవడం తీవ్ర చర్చ నీయాంశంగా మారింది. నాలుగు పంట సీజన్లు ముగిసినా చాలా మంది రైతులకు పూర్తిస్థాయిలో పెట్టుబడి సాయం అందలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు యాసంగి సీజన్ ప్రారంభమవుతున్నా ఇప్పటికీ సాయం జాడ లేకపోవడంతో రైతుల్లో ఆందోళన పెరుగుతోంది. 202324 యాసంగి సీజన్ నుంచి 202425 వానాకాలం, ఆ తర్వాతి యాసంగి వరకు కలిపి మొత్తం నాలుగు సీజన్లు పూర్తయ్యాయి. కానీ ఈ కాలంలో రైతులకు కేవలం గత వానాకాలం సీజన్‌లో మాత్రమే పూర్తి నగదు సాయం అందిందని రైతులు చెబుతున్నారు. అంతకుముందు రెండు సీజన్ల బకాయిలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం మరోసారి యాసంగి సీజన్ ప్రారంభమవుతున్నా, ఇంకా పెట్టుబడి సాయం విడుదలపై స్పష్టత లేకపోవడంతో రైతులు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారు. ఇదిలా ఉండగా రైతు సంఘాల ఆరోపణల ప్రకారం వరి పంటకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ, ఇతర పంటలకు పెట్టుబడి సాయం ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, పప్పుశనగ, మిర్చి వంటి పంటలు వేసే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెబుతున్నారు. సాయం సమయానికి రాకపోవడంతో రైతులు విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. పెరిగిన విత్తనాలు, ఎరువుల ఖర్చులు, కూలిరేట్లు, దిగుబడులు తగ్గడంతో రైతు ఆదాయం మరింత క్షణించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన చిన్న, సన్నకారు రైతులు రైతు భరోసా సాయం ఆలస్యంతో ఎక్కువగా నష్టపోతున్నారని రైతు సంఘాలు చెబుతున్నాయి. సమయానికి డబ్బులు రాకపోవడంతో బ్యాంకులు, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు రైతుల్లో ఒక్కటే ప్రశ్న వినిపిస్తోంది రైతు భరోసా నిజంగానే ఉందా, లేక కేవలం హామీగానే మిగిలిపోయిందా? ప్రభుత్వం వెంటనే బకాయిలను క్లియర్ చేసి, సీజన్ ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రైతు భరోసా పథకం సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోకపోతే, తెలంగాణ రైతాంగం మరింత ఆర్థిక సంక్షభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, బకాయిలు విడుదల చేసి, ప్రతి సీజన్‌కు ముందే పెట్టుబడి సాయం అందేలా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉంది. ఇటీవల సర్పంచ్ ఎన్నికలు, త్వరలో మున్సిపల్ ఎన్నికల కోడ్ కారణంగా కావాలని చెల్లింపులు నిలిపివేశారని, ఇది పూర్తిగా అన్యాయమని రైతు సంఘాలు అంటున్నాయి. ఇటీవల నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ యాంత్రీకరణ ప్రారంభ వేడుకకు హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొనగా రైతుభరోసా గురించి ఒక్కమాట కూడా మాట్లాడకపోవడంతో రైతులకు మరింత ఆందోళన నెలకొంది. అసలు రైతు బంధు వస్తుందా, రాదా అనే భ్రాంతిలో రైతులు రోజులు గడుపుతున్నారు.

వడ్డీలకు తెచ్చి వ్యవసాయం చేస్తున్నాం: రైతు వెంకటేశ్వరరావు సకాలంలో పంట పెట్టుబడి సాయం రైతుభరోసా రాకపోవడంతో అప్పులు చేసి సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిరదని బంజరా కాలనీకి చెందిన రైతు కునుసోత్ వెంకటేశ్వరరావు వాపోయాడు. తనకు 5 ఎకరాల పొలం ఉందని గతంలో సీజన్‌కు సమయానికి పెట్టుబడి సాయం అందేదని ప్రస్తుతం సమయానికి సాయం అందక పోవడంతో వడ్డీలకు తెచ్చుకొని సాగు చేస్తున్నామని ప్రభుత్వం మాకు రైతుభరోసా ఇవ్వాలని కోరాడు.



# గీతాంజలి లో సంక్రాంతి సంబరాలు

*దమ్మపేట రూరల్ జనవరి 11 ప్రభాతవార్త :*

స్థానిక దమ్మపేట గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలుగు ప్రజలు పెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతి వేడుకలు మసకబారుతున్న వేళ మన సంస్కృతి ,సాంప్రదాయాలు అద్దం పట్టే విధంగా పాఠశాలలో బాల ,బాలికలకు మన సంప్రదాయాన్ని గురించి తెలియజేయాలనే సంకల్పంతో ప్రిన్సిపాల్ వెంకటరత్నం సంక్రాంతి సంబరాలను ఏర్పాటు చేశారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు , విద్యార్థులకు పతాంగుల పోటీలను, భోగి మంటలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ప్రిన్సిపల్ మేడిది వెంకటరత్నం మాట్లాడుతూ మూడు రోజులపాటు సంప్రదాయబద్ధంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారని రైతులకు పంటలు చేతికి వచ్చే సమయం కావడంతో ప్రకృతికి, సూర్యునికి, పశువులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పండగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. భోగి రోజున తెల్లవారుజామునే పాత వస్తువులను భోగిమంటల్లో వేసి కొత్త వెలుగులను ఆహ్వానిస్తారని, సాయంత్రం వేళ చిన్నపిల్లలకు రేగిపళ్ళు, చిల్లర డబ్బులు వేసి దిష్టి తీస్తారన్నారు. ముఖ్యంగా పండుగల వేళ కొత్త బియ్యంతో అరిసెలు, నువ్వుల లడ్డూలు, జంతికలు, పొంగలి వంటివి తయారు చేస్తారని,పల్లెటూళ్ళలో హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు పండుగ సందడి పెంచుతాయన్నారు.ఇంటిముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి సంప్రదాయ దుస్తుల్లో సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటారని విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.








## తుమ్మలను కలిసిన ఖమ్మం డిసిసి అధ్యక్షుడు

*దమ్మపేట, జనవరి 11 ప్రభాతవార్త:*

దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఆదివారం



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో త్వరలో జరుగుతున్న మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అన్ని మున్సిపాలిటీలో విజయ కేతనం ఎగర వెయ్యాలని దానికి అనుగుణంగా కార్యకర్తలు నాయకులు పనిచేసే విధంగా ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మలని డిసిసి అధ్యక్షడు నూతి సత్యనారాయణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగా జనార్దన్‌రావు, డాక్టర్ కాపు మురళీకృష్ణ, ముల్ల పాటి సీతారాముల తో పాటు సత్తుపల్లి అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లపూడి ప్రగతి పథంలో మరో ముందడుగు

*వైరా రూరల్ జనవరి 11 ప్రభాతవార్త*

నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ మేడూరి రామారావు శంకుస్థాప వైరా మండలంలోని గ్రామ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా గొల్లపూడి పంచాయతీ పాలకవర్గం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఈరోజు గ్రామంలోని ప్రధాన పుర విధుల్లో అంతర్గత రహదారుల ఆధునీకరణకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ మేడూరి రామారావు మరియు ఉపసర్పంచ్ ఈలప్రోలువెంకటప్పయ్యసంయుక్తంగా కొమరానేని కోటేశ్వరరావు ఇంటి నుంచి బిలివర్ చర్చి వరకు నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ప్రజల ఇబ్బందులకుశాశ్వతపరిష్కారంచాలా కాలంగా ఈ వీధిలోని రహదారి అస్తవ్యస్తంగామారి, వర్షాకాలంలోబురదమయంగాతయారవుతుండటంతో స్థానికులు మరియు బిలివర్ చర్చిక్రైస్తవసోదరులు, వాహనదారులు తీవ్రఇబ్బందులుపడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ప్రత్యేక నిధులను కేటాయించి నాణ్యమైన సిమెంట్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు. నాణ్యతే ప్రామాణికం సర్పంచ్ మేడూరి రామారావుశంకుస్థాపన అనంతరంమేడూరిరామారావుమాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మా మొదటి ప్రాధాన్యత. కేవలం రోడ్లు వేయడమే కాకుండా, అవి దశాబ్దాల పాటు మన్నికగా ఉండేలా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించాం. గ్రామస్తులు కూడా పనులపర్యవేక్షణలోసహకరించాలి అనికోరారు . ఈకార్యక్రమంలో, స్థానిక 6 వార్డ్ మెంబెర్, బత్తిన లక్ష్మయ్య మరోవార్డ్ మెంబెర్ బంక బాబు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సైదా మిట్టపల్లి సతీష్ , ముత్తారపు డేవిడ్ శాఖముడి లోకేశ్వరావు దండేలా ప్రసాద్ గ్రామ పెద్దలు , గ్రామ నాయకులు, మరియు గ్రామ యువకులు తెరాల రాజేష్ ,గూడపాటి నవీన్, మద్దిరాల లక్షి ్మ నారాయణ, మీడిద్దిడి నవీన్, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని కి ఘన సన్మానం.

*కారేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త*

ఐదు సంవత్సరాలుగా సింగరేణి సొసైటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టి రైతుల ప్రయోజనాలకు ఎన్నో సంస్కరణలు ప్రతిపాదించడంతోపాటు సొసైటీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఆదివారం గేటు కారేపల్లి గ్రామంలో స్థానిక గ్రామస్తులు



రైతులు ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళ్తేసింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన దుగ్గి నేని శ్రీనివాసరావు గత ఐదు సంవత్సరాలు కారేపల్లి సొసైటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు నిర్వహించారు. గత 15 రోజుల క్రితం పదవీకాలం ముగిసింది. ఈ సందర్భంగా ఆదివారం గేటు కారేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పూసం ఎల్లయ్య, నూతన పాలకమండలి, పంచాయతీ కార్యదర్శి అనూష ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల గ్రామస్తులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రైతులకు ఎంతో ఎనలేని సేవ చేశారని ఆయన ఇంకా ముందు ముందు అత్యున్నతమైన పదవులు పొంది, ప్రజా సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నూతన పాలక మండలి సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గేటు కారేపల్లి లో సంక్రాంతి సంబరాలు.

### భోగి మంటల తో పండగ సందడి

*కారేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త*

నేడు ఆచార సాంప్రదాయ వ్యవహారాలు కనుమరుగవుతున్న తరుణంలో ప్రజలకు అవగాహన కల్పించాలని క్రమంలో గ్రామస్తులు ఐక్యంగా సంక్రాంతి సంబరాలు వేడుకలు నిర్వహించి గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితేసింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలు గ్రామపంచాయతీ కార్యదర్శి కె. అనూష, సర్పంచ్ పూసం ఎల్లయ్య,పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ



ఎంపీపీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, ఎర్రబోడు గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి లు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా భోగి మంటలు వేసి గ్రామంలో చెడు పోయి అంతా కొత్త పాలకమండలి ఆధ్వర్యంలో శుభాలు జరగాలని వారు కోరారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ ముగ్గుల పోటీలలో మహిళా మణులు, యువత పాల్గొని ముగ్గులు వేశారు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎంతో టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో మన సాంప్రదాయాన్ని సంస్కృతులను కాపాడేవి పండగలని,ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా చెడును పారదోలి అంతా శుభాలు జరగాలని భోగిమంటలేస్తాము, రంగురంగుల రంగవల్లులతో ఇండ్ల ముందు ముగ్గులు వేసుకొని అంతా శుభాలు జరగాలని భగవంతుని కోరుకుంటాము. ఈ సాంప్రదాయాన్ని సంస్కృతులను పెద్దలు మనకు ఇచ్చిన వరంలా భావించి అందరము కలిసి మెలిసి ఆనందంగా జీవించాలని వారన్నారు. ఈ కొత్త పాలక మండలి గేట్ కారేపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు,గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య, గ్రామ పెద్దలు, యువతీ,యువకులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వి బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

**ప్రజలకు ఉపాధి,పంచాయతీలకు పాలన హక్కులు కల్పించాలి**

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బద్రు నాయక్**

*కారేపల్లి జనవరి 11 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చివి బి జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రజలకు ఉపాధిపాలన హక్కులు కల్పించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ అన్నారు.సింగరేణి మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కాలరాస్తు గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారలను నిర్వీర్వం చేసిందని ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ



ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకొచ్చిన వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ చట్టం ( వీబీజీ రామ్ జీ ) గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పేద ప్రజల పైన ప్రమాదకరమైన విధమైన మార్పుల ను పూర్తిగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.అంతే కాకుండా బీజేపీ కేంద్రంలో తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల పేద ప్రజలు ఉపాధిని కోల్పోతారని దీంతో నిరుద్యోగం తీవ్రంగా పెరిగి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దినసరి కూలీలకు కనీస వేతనాల కన్నా తక్కువ వేతనాలు చెల్లించి దోపిడి చేస్తారని ప్రధానంగా మహిళలు ఉపాధి అవకాశాలు కోల్పోతారని తెలిపారు. దళిత ఆదివాసి గిరిజనుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని రానున్న రోజుల్లో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరుగుతాయన్నారు. నూతన చట్టంతో పనులు గ్రామసభ నిర్ణయం పై కాకుండా ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని అన్నారు. పీ సా చట్టంలో గ్రామసభలు పంచాయతీ పనులు అయ్యే ఖర్చులను గ్రామ పరిధిలోనే నిర్ణయించేవి అయితే ఇకపై పనులు నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది అన్నారు . కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మార్చుకోకపోతేకాంగ్రెస్ పార్టీ ఆందోళనలను తీవ్రతరం చేస్తుందని తెలిపారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను పర్యవేక్షించిన ఏ డి ఏ కొంగర వెంకటేశ్వరరావు

**ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి**

**ఏఈవోలు ఆన్లైన్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలి**

**కామేపల్లి ఏవో బి.తారా దేవి**

*కామేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని కొత్తలిం గాల,కొమ్మినేపల్లి గ్రామలలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్లైన్లో నమోదు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు,అగ్రికల్చర్ ఆఫీసర్ టెక్నికల్ జిల్లా వ్యవసాయ అధికారి కార్యా లయం కు చెందిన పవన్,మండల వ్య వసాయ అధికారి బి.తారా దేవి పర్యవేక్షి ంచారు.ప్రతి రైతు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని కోరారు.వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రీ వలన కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధి పొం దాలంటే " ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో" 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు భూభారతి పోర్టల్ లో భూమి ఉ న్న ప్రతి రైతు వారి ఆధార్ కార్డు,పట్టాదా ర్ పాస్ పుస్తకం,ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ )కొరకు నమో దు చేసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన,భారత ఆహార భద్రత మిషన్ ఇలాంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బి.జగదీశ్వర్,బి.భాస్కర్,రైతులు తుమ్మ లపల్లి వీరయ్య,ధారావత్ సురేష్,నగేష్ , మోహన్ తదితరులు పాల్గొన్నారు.






## గొల్లపూడి ప్రగతి పథంలో మరో ముందడుగు

*వైరా రూరల్ డిసెంబరు 11 ప్రభాతవార్త*

నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ మేడూరి రామారావు శంకుస్థాప వైరా మండలంలోని గ్రామ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా గొల్లపూడి పంచాయతీ పాలకవర్గం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఈరోజు గ్రామంలోని ప్రధాన పుర విధుల్లో అంతర్గత రహదారుల ఆధునీకరణకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ మేడూరి రామారావు మరియు ఉపసర్పంచ్ ఈలప్రోలువెంకటప్పయ్యసంయుక్తంగా కొమరానేని



కోటేశ్వరరావు ఇంటి నుంచి బిలివర్ చర్చి వరకు నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.ప్రజల ఇబ్బందులకుశాశ్వతపరిష్కారంచాలా కాలంగా ఈ వీధిలోని రహదారి అస్తవ్యస్తంగామారి,వర్షాకాలంలోబురదమయంగాతయారవుతుండటంతో స్థానికులు మరియు బిలివర్ చర్చిక్రైస్తవసోదరులు,వాహనదారులు తీవ్రఇబ్బందులుపడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ప్రత్యేక నిధులను కేటాయించి నాణ్యమైన సిమెంట్ రోడ్డు నిర్మించాలని నిర్ణయి ంచారు.నాణ్యతే ప్రామాణికం సర్పంచ్ మేడూరి రామారావుశంకుస్థాపన అనంతరంమేడూరిరామారావుమాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మా మొదటి ప్రాధాన్యత. కేవలం రోడ్లు వేయడమే కాకుండా, అవి దశాబ్దాల పాటు మన్నికగా ఉండేలా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించాం. గ్రామస్తులు కూడా పనులపర్యవేక్షణలోసహకరించాలి అనికోరారు .ఈకార్యక్రమంలో,స్థానిక 6 వార్డ్ మెంబెర్,బత్తిన లక్ష్మ య్య మరోవార్డ్ మెంబెర్ బంక బాబు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సైదా మిట్టపల్లి సతీష్ , ముత్తారపు డేవిడ్ శాఖముడి లోకేశ్వరావు దండేలా ప్రసాద్ గ్రామ పెద్దలు , గ్రామ నాయకులు, మరియు గ్రామ యువకులు తెరాల రాజేష్ ,గూడపాటి నవీన్, మద్దిరాల లక్షి ్మ నారాయణ, మీడిద్దిడి నవీన్, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరు

*తల్లాడ, జనవరి 11, ప్రభాతవార్త*

భారత గడ్డపై సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జనవరి 18న జరిగే సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కార్యదర్శి గోసు రమేష్, నల్లమోతు నరసింహారావుతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ పేదోడి జెండాగా ఈ పార్టీ ఆవిర్భవించిందని, అలాంటి జెండాను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, 5 లక్షల మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొననున్నారని, అంతే గాక 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరు కానుండగా 10 వేల మందితో, రెండు వాలంటర్లతో కవాతు ఉండబోతుందని, చరిత్రలో సిపిఐ సువర్ణక్షరాలతో మిగిలిపోయే సభలా నిలవనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ రమేష్, పఠాన్ జాన్బాష పాల్గొన్నారు.



# కాటమనేని ముత్తయ్య, ద్రౌపది జ్ఞాపకార్థం మెగా ఉచిత శిబిరం





**కల్లూరు, జనవరి 11, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీలో నిరుపేదలకు పట్టణాలకు వెళ్లి ఆరోగ్యము చూయించుకోలేక పల్లెల్లోనే నివసిస్తున్న వారిని చూసి చెల్లించి పోయిన కాటమనేని ముత్తయ్య, ద్రౌపతి జ్ఞాపకార్థంతో హైదరాబాదు నుండి సుమారు 50 మంది ప్రత్యేక వైద్య నిపుణులతో చంద్రు పట్లలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సర్పంచ్ కాటమనేని విజయలక్ష్మి ్మ, ప్రముఖ న్యాయవాది కాటమనేని రమేష్ తదితర ప్రముఖులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ శిబిరంలో క్యాన్సర్ వంటి మహామారి జబ్బును ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి సరి అయిన మందులు అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంపు ని నిర్వహించడం జరిగిందని శరీరంలోని అన్ని భాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు ఈ క్యాంపు లో ఉన్నారని మీరు ఎటువంటి జబ్బునైనా ప్రాథమిక స్థాయిలో గుర్తించి వాటికి సరిహైన వైద్యం అందించడంతో ఆ జబ్బులు శాశ్వతంగా తగ్గిపోతాయని ఆ ఉద్దేశంతోనే ఈ క్యాంపు నిర్వహించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఎఎస్, ఎ సి పి వసుంధర యాదవ్ ఐపిఎస్ వారు శిబిరంలో పరీక్షి ంచి పేదలకు ఉచిత వైద్య సౌకర్యం అందించటం చాలా సంతోషకరమైన విషయం అని ఈ కార్యక్రమంలో వాలంటీర్ గా పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులను, మరియు గ్రామపంచాయతీ సిబ్బందితో విజయవంతంగా ముగించటం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, వల్లభనేని రవి, ఉప సర్పంచ్ పైళ్ల రాధాకృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది రాజశేఖర్, అంగనవాడి, ఆశా వర్కర్లు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




## రాజ్యసభ సభ్యులు పార్థసారథి రెడ్డి తండ్రినీ ఆశీర్వదించిన పండితులు..

**సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవార్త :**



హెట్రో డ్రగ్స్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ , రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథ రెడ్డి, తండ్రి బండి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కందుకూరు గ్రామంలోని ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి అర్చకులు వేదమంత్రాలతో పూజలు చేసి ఆయురారోగ్యాలతో తండ్రి శ్రీనివాసరెడ్డి ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు. సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి నగర్ లోని శ్రీ లక్ష్మీ ్మ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని



అర్చకులు అరవెల్లి ఉదయ్ కుమార్, కందుకూరు లోని వారి స్వగృహానికి వెళ్లి రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథరెడ్డిని, కలుసుకుని వారికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, తండ్రిబండి శ్రీనివాసరెడ్డిని జన్మదినం సందర్భంగా ఆయనకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వర స్వామి వారి కుటుంబాన్ని చల్లగా చూడాలని ప్రార్థించారు.

# విజయవంతంగా ముగిసిన జాతీయ కబడ్డీ పోటీలు

**- విజేతలుగా మొదటి, ద్వితీయ, తృతీయ స్థానం గెలుచుకున్న రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ జట్లు**

**- సమర్థవంతంగా పోటీలు నిర్వహించిన అధికారులు, మోరిటెక్ ఫౌండేషన్, కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు**

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 11:**






పాఠశాలల క్రీడా సమాఖ్య 69వ అండర్ 17 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజుల నుంచి ప్రశాంత వాతావరణంలో నిర్వహించగా ఆదివారం సాయంత్రం విజయవంతంగా ముగిశాయి. దేశం నలుమూలల నుంచి మొత్తం 33 జట్లు జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనగా ఆదివారం నిర్వహించిన క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్ ఫైనల్ మ్యాచ్ లలో మొదటి స్థానంలో రాజస్థాన్, రెండవ స్థానంలో ఉత్తర ప్రదేశ్, మూడో స్థానంలో తెలంగాణ జట్లు నిలిచాయి. వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న కబడ్డీ జట్ల క్రీడాకారులు తమ తమ ప్రతిభతోపాటు, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు, శిక్షణ అధ్యాపకులకు కావలసిన అన్ని రకాల వసతి, భోజన సౌకర్యాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఆదేశాలతో స్థానిక అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లను చేయడం జరిగింది. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను మారుమూల ఏడూళ్ల బయ్యారం గ్రామంలో నిర్వహించడానికి అన్నిరకాల సహాయ సహకారాలను అందించిన మోరిటేక్ ఫౌండేషన్ నిర్వహకులు కంది విశ్వ భారతి రెడ్డి, అదేవిధంగా కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంది సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు పాత్ర కీలకంగా మారింది. పోటీల నిర్వహణలో ఎటువంటి లోపలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని నిర్వహించడంతో మారుమూల గ్రామాలలో సైతం జాతీయ స్థాయి పోటీలను నిర్వహించవచ్చు అని రుజువు చేయడం జరిగింది. చివరి రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్లో సందర్భంలో చిన్నపిల్లలు చేసిన నృత్య ప్రదర్శన అభిమానులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. క్రీడ పోటీలను నిర్వహించే పరిసర ప్రాంతాల్లో ఎటువంటి పారిశుధ్య లోపాలు తలెత్తకుండా మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు అదేవిధంగా పంచాయతీలలో పనిచేసే సిబ్బంది వారి విధులను నిర్వహించారు. ఐదు రోజులపాటు జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను మంత్రులు వాకిటి శ్రీహరి, సీతక్క, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ జీతీష్ వి పాటేల్ జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ్మ లు ప్రారంభించారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్ పి బలరాం నాయక్ లు విచ్చేసి శుభాకాంక్షలు తెలుపుతూ క్రీడాలలో రాణించాలని ఆకాంక్షి ంచారు. మారుమూల ప్రాంతంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు అత్యంత సమర్థవంతంగా నిర్వహించినందుకు మోరిటెక్ ఫౌండేషన్ నిర్వాహకులు కంది విశ్వ భారతి రెడ్డి, కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంది సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా క్రీడల పోటీల నిర్వహణలో అన్ని ఏర్పాట్లు నిర్వహించినందుకు జిల్లా, స్థానిక అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆదివారం జరిగిన పోటీలలో మొదటి సెమీఫైనల్ పోటిలో తెలంగాణ ఉత్తరప్రదేశ్ జట్లు తలపడగా ఉత్తరప్రదేశ్ గెలిచింది, రెండవ సెమిఫైనల్ లో హర్యానా రాజస్థాన్ పోటీపడగా అట సమానం కాగా మరల 5 రైడ్స్ పోటీ నిర్వహించగా రాజస్థాన్ జట్టు గెలుపొందినది. ఫైనల్ మ్యాచ్ లో రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ జట్లు పోటీలో దిగగా రాజస్థాన్ జట్టు గెలిచి మొదటి స్థానం, రెండవ స్థానం ఉత్తరప్రదేశ్ జట్లు నిలిచాయి. 3 వ స్థానం కోసం తెలంగాణ హర్యాన జట్లు పోటీపడగా తెలంగాణ జట్టు విజయం సాదించి 3 స్థానం లో నిలిచింది. జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో గెలుచుకున్న జట్ల క్రీడాకారులకు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, బిటిపి ఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న, జిల్లా విద్యాశాఖ అధికారిని నాగలక్ష్మి ్మ ల చేతులమీద బహుమతులను అందజేశారు. క్రీడాలు విజయవంతం జరగడానికి మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక తాసిల్దార్ గోపాలకృష్ణ రెవిన్యూ సిబ్బంది, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంకీర్త్ సిబ్బంది, అదేవిదంగా మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు 23 గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఆయా పంచాయతీలలో నిర్వహిస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులు, క్రీడాకారులకు పోటీలో గాయాలు దెబ్బలు తగిలినప్పుడు తక్షణ వైద్య సహాయం అందించిన వైద్యులు సిబ్బంది, శాంతి భద్రతలకు ఎటువంటి అవంతరం జరగకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకున్న స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, పోలీస్ సిబ్బంది, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేసిన ఏ ఈ వేణుగోపాల్, విద్యుత్ సిబ్బంది తమ బాధ్యతను సమర్థవంతంగా పోషించడం జరిగింది. జాతీయ స్థాయి అండర్ 17 జాతీయ కబడ్డీ లు మారుమూల ప్రాంతం అయినా ఏడూళ్ళ బయ్యారంలో విజయవంతంగా నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించిన మోరిటేక్ పౌండేషన్ నిర్వాహకులు కంది విశ్వ భరత్ రెడ్డి, కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంది సుబ్బారెడ్డి వారి కుటుంబ సభ్యులకు, అదేవిదంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జీతీష్ వి పాటేల్ స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు మండల, గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి టీడీపీ సిద్ధం....

**- జిల్లా టిడిపి అధ్యక్షులు రామనాథం...**

**సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవార్త :**

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం అన్నారు. సత్తుపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పట్టణ టీడీపీ అధ్యక్షుడు వినుకొండ. రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఖమ్మం జిల్లా టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి. రామనాథం హాజరై పై విధంగా అన్నారు. ఈ సమావేశంలో సత్తుపల్లి పట్టణంలోని 23 వార్డులలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చెయ్యాలని ఆసక్తి ఉన్న అభ్యర్థులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో సంప్రదించాలని ఆయన కోరారు .తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా నాయకులు రామనాథం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చెయ్యవలసిన కార్యాచరణాలు పై మాట్లాడి కార్యకర్తలకు వివరించారు. ఎన్నికలో పోటీకి సిద్ధంగా ఉండాలి అని చంద్రబాబు నాయుడు తెలిపారు అనిరామనాథం చెప్పారు. భవిష్యత్ లో జరిగే ప్రతి ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుంది అని అదే విధంగా జనవరి 18 న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా నిర్వహించాలని రామనాథం కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పోట్రూ వెంకట రామరావు, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కరరావు, తిమ్మిడి రాంబాబు, పలగాని రమ్య, మండల పార్టీ అధ్యక్షుడు గన్నేని రాం ప్రసాద్, కాకర్లపల్లి వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, రాచర్ల చందు, మోహన్ రావు, మన్నేని నాని, కల్లూరు, వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతం

**నేలకొండపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:**

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్జీఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు నిర్వహించిన 37వ నెల నెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 114 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు



అందించారు. వైద్య శిభిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్ లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం రూ.100కే అందించారు. ఈ వైద్య శిభిరంలో రోగులకు డాక్టర్ రంజిత్ రావెళ్ల ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ), డాక్టర్ ఎం శ్రీకాంత్ వైద్య సేవలు అందించారు. స్థానిక వసుంధరా ఒకేషనల్ కళాశాల కన్వీనర్ ఈగ అనిల్ కుమార్, ఆ కళాశాల విద్యార్థినులు, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత వైద్య సేవలకు సహకారం అందించారు. వైద్య శిభిరానికి వచ్చిన వారందరికీ స్థానిక వ్యాపార ప్రముఖులు మాటూరి శేషగిరిరావు, స్వర్గీయ సుగుణ దంపతుల కుమారుడు మాటూరి సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రోగుల కోసం మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, షేక్ జమాల్ పాషా, దండా సూర్యనారాయణ, వాలంటీర్ లు మంకెనపల్లి. నరసింహారావు, కొత్త సోమశేఖర్, కొత్త రాణి, దండా సైదారావు, షేక్ అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం, సామాల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో కుడారై ఉత్సవం

**నేలకొండపల్లి, జనవరి 11ప్రభాతవార్త:**

ధనుర్మాసంను పురస్కరించుకొని నేలకొండపల్లి లోని శ్రీవేంకటేశ్వర



స్వామి దేవాలయం నందు ఆదివారం కుడారై ఉత్సవంను ఘనంగా నిర్వహి ంచారు. మహిళలు తులసి పూజ, కుంకుమ అర్చనలు చేశారు. ఈ కుడారై ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం పాలకమండలి చైర్మన్ కనమర్లపూడి రమేష్, పాలకమండలి సభ్యులు, దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, దేవాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

**నేలకొండపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:**

సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ, సంతూర్ సోప్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం భైరవునిపల్లి గ్రామం నందు నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతమైనాయి. ఈ ముగ్గుల పోటీలో సుమారు 100 మంది మహిళలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీ విజేతలకు సంతూర్ సోప్స్ డీలర్ మాటూరి సుబ్రహ్మణ్యం బహుమతులు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో భైరవునిపల్లి గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, ఉపసర్పంచ్ ఆలేటి ఉమామహేష్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, మాజీ అధ్యక్షులు గేల్లా జగన్ మోహన్ రావు, ఏటుకూరి వెంకటరామారావు, మచ్చ రఘుపతిరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, వెల్లంపల్లి శ్రీనివాసరావు పొన్నగాని శ్రీనివాసరావు, యలమద్ది లెనిన్, తెల్లగొర్ల లింగస్వామి, బండారుపల్లి నాగేశ్వరరావు, మచ్చ రేణుక, కొత్త వేణు, కొడూరు వెంకటాచారి, భవనాసి దుర్గారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన ఎన్.ఎస్.ఎస్ శీతాకాల ప్రత్యేక శిభిరం

**నేలకొండపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో బోదులబండ గ్రామం నందు గత వారం రోజులుగా నిర్వహించిన శీతాకాల ప్రత్యేక శిభిరం ఆదివారం విజయవంతంగా




ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో ముఖ్య అతిధి జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత వారం రోజులుగా విద్యార్థులు చాలా క్రమశిక్షణతో అనేక సామాజిక విషయాలను అవగాహన చేసుకున్నారని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొమ్మినేని శ్రీనివాసరావునుప్రత్యేకంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టేకోల నాగార్జున, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు బి.నాగేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బచ్చోడు గ్రామంలో కందాల ఉపేందర్ రెడ్డి పేరుతో స్వచ్ఛంద సేవలు ప్రారంభం

**చనిపోయిన పేద కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సహాయం!**

**ఆదివారం 9వ వార్డులో దుండి వెంకయ్య మరణంతో ప్రారంభమైన కార్యక్రమం.!**

**తిరుమలాయపాలెం, జనవరి 11(ప్రభాత వార్త)**

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి 66 వ పుట్టిన రోజు జనవరి 09 తేదీన శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మారీ ముఖ్యంగా మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 10కేజీల కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం 8వ వార్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద సుమారు 1500 మందికి భోజనాలు ఏర్పాటు చేసి మండలంలోని ఆదర్శంగా నిలిచారు. అంతేకాకుండా గతంలో ఉపేందర్ రెడ్డి చేసిన స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ఆయన పుట్టినరోజు సందర్భంగా, చనిపోయిన ప్రతి పేద కుటుంబానికి రూ. 5000/ ఆర్థిక సాయం కందాల యూత్ అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బచ్చోడు గ్రామంలో 9వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దుండి వెంకయ్య వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి రూ.5000/ ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# నేస్తం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రికెట్ పోటీలు..

**కూసుమంచి, జనవరి 11 (ప్రభాతవార్త) :**

కుసుమంచి హైస్కూల్లో నేస్తం వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నిర్వాహకులు ప్రారంభించారు. ఈ పోటీలలో వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను గత పది సంవత్సరాల నుంచి నేస్తం ఫౌండేషన్ నుంచి నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ అధ్యక్షుడు చిలకల నాగార్జున తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతిని కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మైపాల్



దంపతులు, చెన్ను వెంకటరమణ ఉపసర్పంచ్ రెండవ బహుమతిని, మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ మూడో బహుమతి జోతుల వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు విజయ్ శివ సోదరులు, కూసుమంచి దావత్ హోటల్ ప్రొప్రైటర్ కుమార్ మాన్ అఫ్ ది సిరీస్, బుర్ర వీరస్వామి జ్ఞాపకార్థం బెస్ట్ బౌలర్ అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కృష్ణవేణి, చెన్న మోహన్ రావు (మాజీ సర్పంచ్ ) చెన్ను వెంకటరమణ ఉపసర్పంచ్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు చిలకల నాగార్జున, సభ్యులు శివ, విజయ్, వెంకటేష్, జ్యోతుల శివ, డి సురేష్, ఉపేందర్, మిగతావారంతా కలిసి మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నేస్తం ఫౌండేషన్ అధ్య క్షులు నాగార్జున మాట్లాడుతూ ఈ క్రీడల ద్వారా వచ్చిన నగదు ను పేద విద్యార్థుల సహాయం కోసం నేస్తం ఫౌండేషన్ వినియోగించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు ధన్యవాదాలు తెలియ జేస్తూ, మరిన్ని గ్రామాల క్రీడాకారులు పోటీలలో పాల్గొనాలని కోరారు.

# ఉత్సవ భరితంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువులకు ఘన సన్మానం.

**పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981 82 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం.**

**తిరుమలాయపాలెం, జనవరి 11(ప్రభాత వార్త)**

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిండిప్రోలు వివిధ గ్రామాలకు చెందిన ఎస్ ఎస్ సి 1981 82 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 44 వసంతాల సమ్మేళనం సందర్భంగా గురువులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా తమ జీవితాలకు దిశనిర్దేశం చేసిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దటంలో గురువుల పాత్ర అనిర్వేచనీయమని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జి శంకరయ్య ఏ బాపూజీ రావు ఆర్ రామాంజనేయ స్వామి హైమావతి ఎస్ బి జమాల్ సాబ్ ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నామవరపు బాబు, ఉపాధ్యాయులు ను ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఉన్నం శ్రీనివాసరావు రావూరి భరద్వాజ ఇంజమ్ యాకుబ్రావ్ డి శ్రీనివాస్ చామకూరి వెంకన్న గుర్రం అమ్మయ్య వడ్లమూడి వెంకన్న బి జనార్దన్ జి అరుణ డి సుజాత ఇందిరా తదితరులు ఆనాటి మొదటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువుల సేవలను కొనియాడారు. గురువులు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి గర్వకారణం అని తెలిపారు ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు తరతరాల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని అభిప్రాయం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో పూర్వ విద్యార్థులు అందరం ఒక కమిటీగా ఏర్పడి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు



# రైతు భరోసా కోసం.. ఎదురుచూపులు

**యాసంగి సీజన్ సగం గడిచినా**

**అందని పెట్టుబడి సాయం**

**అప్పులు తెచ్చి సాగు చేస్తున్న రైతులు**

**భరోసాపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం**




ఏన్కూరు, ప్రభాతవార్త

వానాకాలం సీజన్ ముగియడంతో..యాసంగి పంటల సాగు పనుల్లో రైతులు బిజీ బిజీ అయ్యారు.యాసంగి (రబీ)సీజన్ సగం దాటుతున్నా..రైతు భరోసా పెట్టుబడి సాయం రైతుల ఖాతాలలో జమ కాకపోవడంతో రైతాంగం ఆందోళ నకు గురవుతోంది.గడిచిన వానాకాలం సీజన్లో కొంత ఆలస్యంగానే రైతు భరో సా సొమ్ము ప్రభుత్వం విడుదల చేసింది..యాసంగి సీజన్లో అదే పరిస్థితి కనిపి స్తుంది.గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసింది..అయినా రైతు భరోసా పై స్పష్టత లేదు.ప్రభుత్వం ఎప్పుడు రైతుభరోసా నిధులు విడుదల చేస్తుందో స్ప ష్టత ఇవ్వక పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎదురు చూపుల్లోనే ఉన్నా రు.ప్రస్తుతం గ్రామాలలో ఎక్కడ చూసినా రైతు భరోసా ఇంకెప్పుడు వస్తుంద ని చర్చ వినిపిస్తోంది.డిసెంబర్ నెల గడిచిపోయిన పెట్టుబడి సాయం అందక పోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు.కనిపించిన అధికారు లను..నాయకులను రైతుభరోసా ఇంకెప్పుడు వస్తుందని రైతులు ప్రశ్నిస్తున్నా రు.చేతిలో డబ్బులు ఉంటే..ఎరువులు..విత్తనాలు కొనడం..ట్రాక్టర్ యంత్రాల కు అద్దెను చెల్లించడం..సేంద్రియ ఎరువులను కొనుగోలు చేయడం లాంటి ప నులు చేపడతారు.డిసెంబర్ నెల దాటినా కూడా రైతు భరోసా అందకపోవడ ముతో విత్తనాలు..ఎరువులు..పురుగు మందులు.. ట్రాక్టర్ అద్దె..కూలీల ఖ ర్చులు పెరిగిపోవడం తో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు తెచ్చి సా గు పనులు కొనసాగిస్తున్నారు.బ్యాంకులు..ప్రైవేట్ వడ్డీ వ్యాపారులవద్ద నుం చి అధిక వడ్డీకి రుణాలు తీసుకుంటూ..పెట్టుబడులు పెడుతున్నారు.రైతు భ రోసా సాయం సమయానికి అందితే కొంత మేరైనా ఆర్థిక ఊరట లభించేదని రైతులు వాపోతున్నారు.పంటల సాగు కీలక దశకు చేరుకుంది.ఈ సమయం లో పెట్టుబడి సాయం లేకపోవడంతో పంటలపై ప్రభావం పడే ప్రమాదం ఉంద ని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.సాగు మధ్యలో పెట్టుబడి కొరత ఏర్పడితే దిగుబడులు తగ్గే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.గతంలో ప్రతి సీజన్ ప్రారంభానికి ముందే రైతు భరోసా నిధులు జమయ్యేవని..ఇప్పుడు ప రిస్థితి భిన్నంగా మారిందని రైతులు గుర్తు చేస్తున్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చి న హామీలపై ప్రభుత్వం మోనం పాటించడం బాధాకరమని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరో సా నిధుల విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని.. రైతులు డిమాండ్ చే స్తున్నారు.ఆలస్యం చేయకుండా పెట్టుబడి సాయం అందిస్తేనే యాసంగి సా గు సజావుగా సాగుతుందని.. లేకపోతే రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూ రుకుపోతారని హెచ్చరిస్తున్నారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్య మైతే..మా టలకే పరిమితం కాకుండా చర్యల్లో చూపాలని రైతాంగం కోరుతోంది.రైతు భ రోసా అందుతుందా..? అనే ప్రశ్న రైతుల గుండెల్లో నలుగుతోంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులు విడుదల చేసి ఖాతాలలో జమ చే యాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## హెట్రో డ్రగ్స్అధినేత ఎంపీ పార్థసారథరెడ్డిని కలిసిన మంత్రి తుమ్మల ,ఎమ్మెల్యే

సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో నీ ఏం సూర్ మండలం కందుకూరు గ్రామంలోని హెట్రో డ్రగ్స్ అధినేత రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డినీ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందులు ఆదివారంమర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పార్థసారథి రెడ్డి తండ్రి బండి శ్రీనివాస్ రెడ్డి (96) జన్మదిన సందర్భంగా ఆయన స్వగృహానికి వెళ్లి మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానందములు తండ్రిని శాలువాలతోసన్మానించిజన్మదినశుభాకాంక్షలుతెలియజేశారు. అనంతరం మంత్రి తుమ్మలరాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డితో కొద్దిసేపు ముచ్చటించారు. ముందుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కందుకూరు గ్రామంలోని తన రాజకీయ చిన్ననాటి చిరకాల మిత్రుడైన బండి గురునాథరెడ్డి స్వగృహానికి వెళ్లి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయనతో ఆయన ఆరోగ్య పరిస్థితులుయోగక్షేమాలుతదితర విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి మాజీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షులు కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, మాజీ సర్పంచ్ పైజుద్దీన్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా టెట్ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, జనవరి 11 ప్రభాతవార్త:




భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో టెట్ పరీక్షలు ఆది వారం అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్లో ప్ర శాంతంగా, ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెషన్-I లో మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 89 మంది హాజరై, 11 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే సెషన్-II లో కూడా మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 88 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై, 12 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు నియమించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం వల్ల టెట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# పేదవాడి సొంతింటికల నెరవేరుస్తున్న ప్రభుత్వం

**ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే**

సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాల్లో భాగమైన పేదవాడి సొంతింటి కల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెర వేరుస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని ఎనిమిదవ వార్డు ఎన్టీఆర్ కాలనీలో శీలం వెంకటనారాయణ వరలక్ష్మి, 13వ వార్డు జవహర్ నగర్ కాలనీలో వంగల పుల్లయ్య కృష్ణకుమారిలు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్ల నుంచి ఇళ్ళ కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఇందిరమ్మ పాలనలో అర్హులైన పేద ప్రజలం దరికీ ఇల్లు నిర్మించి వారి కళ నెరవేరు స్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో ప్రజలు మెచ్చే విధంగా పాలన అందిస్తున్నారని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 వార్డులకు నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను ఎమ్మెల్యే కోరారు. మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగర ఏసి ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డికి కానుక ఇవ్వాలని ప్రజలను కోరారు. జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సహాయ సహకారాలతో మున్సిపాలిటీ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతామని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మున్సి పాలిటీ లోని ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి, చల్లగుల్ల నరసింహారావు, గాదే చెన్నా రావు, ఎండి కమలపాషా, పింగళి శామ్యూల్ అధికారులు అనాధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

## సంక్రాంతి వెళ్తున్నారా? జాగ్రత్త.. దొంగలు పడొచ్చు!

**ప్రజలకు ఇల్లందు సీఐ టి. సురేష్ కీలక సూచనలు**

ఇల్లందు, జనవరి 11, ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ వేళ ప్రజలు తమ సొంత ఊర్లకు వెళ్లే క్రమంలో ఇళ్ల భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సీఐ) టి. సురేష్ సూచించారు. పండుగ సెలవుల నేపథ్యంలో పట్టణాలు, గ్రామాల్లో ఇళ్లు ఖాళీగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజల కోసం పలు భద్రతా సూచనలు చేశారు. విలువైవస్తువులు,ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు తమ వద్ద ఉన్న విలువైన బంగారు నగలు, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి.వీలైనంత వరకు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవడం వల్ల దొంగతనాలను అరికట్టవచ్చు. సమాచారం అందించండి మీ పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. పొరుగువారి సాయం ఊరికి వెళ్లేటప్పుడు నమ్మకస్తులైన పొరుగువారికి సమాచారం ఇచ్చి, అప్పుడప్పుడు మీ ఇంటిని గమనిస్తూ ఉండమని కోరాలి.పోలీస్ నిఘా ఉధృతంపండుగ సీజన్లో చోరీల నివారణకు పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సీఐ తెలిపారు. "పట్టణాలు, గ్రామాల్లో పెట్రోలింగ్ను ముమ్మరం చేశాం. తాళం వేసి ఉన్న ఇళ్లపై మా సిబ్బంది ప్రత్యేక నిఘా ఉంచుతారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే నేరాలను పూర్తిగా అరికట్టవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# వికసిత్ భారత్ వీబీజీ రామ్ జీ చట్టంతో..

# గ్రామీణాభివృద్ధికి కొత్త దిశ.

## ఎంఎన్ఆర్ ఈజీఏకు కొత్త పేరు.

## 125 రోజులు ఉపాధి హామీకి చట్టబద్ధత.

## గ్రామీణ మోలిక వసతులపై ఫోకస్..

*ఏన్కూరు,జనవరి11, ప్రభాతవార్త :*

దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఉపాధి హామీ పథకానికి కొత్త రూపం వచ్చింది.లోక్ సభ..రాజ్యసభల్లో ఆమోదం పొందిన వికసిత్ భారత్ గ్యారెం టీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్)వీ.బీ.జీ రామ్ జీ బిల్లుకు 2 025 కు రాష్ట్రపతి ద్రౌపది ముర్మా ఆమోదం తెలపడంతో ఇది అధికారికంగా చట్టంగా మారింది.ఇప్పటి వరకు అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉ పాధి హామీ చట్టం(ఎం.ఎన్.ఆర్.ఈ.జీ.ఏ)కు..బదులుగా ఇకపై వికసిత్ భార త్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్ )వీ.బీ.జీ.రామ్ జీ అమలులోకి రానుంది.100 రోజుల నుంచి 125 రోజులకు ఉపాధి విస్తరణ..కొత్త చట్టం కింద గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం లేని కూలీలు పనిచేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వారికి ఏడాదిలో 125రోజుల వేతన హామీ ఉ పాధి కల్పించేందుకు ప్రభుత్వం చట్టబద్ధ హామీ ఇచ్చింది.2005లో కాంగ్రెస్ పా ర్టీ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల ఉపాధి మాత్రం ఉండేది.కొత్త చట్టంతో గ్రామీణ కుటుంబా ల ఆదాయం పెరగడంతో పాటు వలస కూలీల సమస్యకు కొంతమేర పరిష్కా రం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తుంది.గ్రామీణ మోలిక వసతులపై ప్రత్యేక దృష్టి.. వీ బీ జీ రామ్ జీ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీరు.. సాగునీరు.. రహదారులు..నీటి సంరక్షణ పనులు..పర్యావరణ పరిరక్షణ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు.సురక్షి త తాగునీటి వనరు ల కల్పనకు సంబంధించిన పనులు ద్వారా..పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశా లు కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.దీనివలన గ్రామీణ ప్రాంతాల లో వ్యవసాయ ఉత్పాదకత పెరగడంతోపాటు ప్రజల జీవన ప్రమాణాలు మె రుగుపడతాయని పేర్కొంది.రైతులు..కార్మికులకు ద్వంద్వ ప్రయోజనం.. ఈచట్టం ద్వారా కేవలం కూలీలకే మాత్రమే కాకుండా..రైతులకు కూడా ప్రయో జనం కలుగుతుందని..కేంద్రం స్పష్టం చేసింది.నీటి వనరుల అభివృద్ధి..గ్రామీ ణ రహదారుల నిర్మాణం వల్ల వ్యవసాయ రంగానికి అనుబంధ మోలిక వస తులు బలపడతాయని తెలిపింది.గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ రావడంతో రైతులకు మార్కెట్లకు చేరువ పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.ఖర్చుల భారం :కేంద్రం ఉ రాష్ట్రాల వాటా.కొత్త చట్టం ప్రకారం పథకం కింద అయ్యే మొత్తం వ్యయంలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం..40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి.అయితే ఈశాన్యరాష్ట్రా లు..ఉత్తరాఖండ్..హిమాచల్ ప్రదేశ్..జమ్మూ కాశ్మీర్ వంటి ప్రత్యేక ప్రాంతాల లో ఖర్చులో 90 శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.ఈ నిధుల సమీకరణ వి ధానం రాష్ట్రాలపై ఆర్థిక భారం పెంచుతుందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. పని లభించకపోతే నిరుద్యోగ భృతి..ఈ పథకం కింద దరఖాస్తు చేసిన వ్యక్తికి 15 రోజుల లోపు పని కల్పించక పో తే నిరుద్యోగ భృతి చెల్లించాల్సి ఉంటుంది.ఇందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే సమకూర్చాలి.ఈ నిబంధన పాత చట్టంలో ఉన్నప్పటికీ.. కొత్త చట్టంలో దీనికి మరింత స్పష్టత ఇచ్చారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుసంధానం:2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ దార్శనికతకు అనుగు ణంగా గ్రామీణ అభివృద్ధికి స్పష్టమైన దారిని ఈ చట్టం చూపుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.పారదర్శకత..జవాబుదారీతనం పెంపొందిస్తూ గ్రామీణ ప్రజల జీవనోపాదులను బలోపేతం చేయడమే లక్ష్యం అని వెల్లడించింది. ప్రతిపక్షాల అభ్యంతరాలు :అయితే ప్రతిపక్షాలు చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయి.రాష్ట్రాలకు ఎక్కువ అధికా రాలు ఇచ్చినట్లుగా కనిపిస్తున్నప్పటికీ..ఆర్థిక భారం మాత్రం రాష్ట్రాల పైనే మోపుతున్నారని విమర్శిస్తున్నాయి.పాత ఎంఎన్ఆర్ ఈజీఏ పథకములోని హక్కుల స్వరూపం తగ్గుతుందనే ఆందోళన కూడా వ్యక్తం చేస్తున్నాయి.గ్రా మీణ ఉపాధి..మోలిక వసతులు..జీవనోపాధి రంగాలలో కీలక మార్పులకు దారి తీయనున్న వికసిత్ భారత్ వీ బీ జీ రామ్ జీ చట్టం రానున్న రోజులలో గ్రామీణ భారత ముఖచిత్రాన్ని ఎంతవరకు మార్చగలదన్నది కాలమే నిర్ణయి ంచనుంది.



## బంజారాల జగత్ గురు భిక్ష గురుజీని

### కలిసిన నందు సాధు,రమేష్ సాధు

### ఢిల్లీలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 28న శాంతియుత ర్యాలీ

*కామేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:*

బంజారాల జగత్ గురు బిక్ష గురుజీని కామేపల్లి కి చెందిన తేజవత్నందు సాధు,రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఆంగోత్ రమేష్ సాధు ఆదివారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు.ఖమ్మం జిల్లా బంజారాల పక్షాన వారు మర్యాద పూర్వకంగా కలిసి స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.దేశ రాజధాని ఢిల్లీలో జరగ బోయే సంత్ సేవాలాల్ జయంతి ఉత్స వాలు, జగత్ బంజరా ఆది సనాతన్ జ్యోతి కార్యక్రమం ను వారు ఈ సందర్భంగా అడిగి తెలు సుకున్నారు.గురువు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 28న ఢిల్లీలో టీటీడీ బాలాజీ టెంపుల్ నుండి శాంతియుత ర్యాలీతో అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ కు వెళ్లి ఉదయం 10:30 సంత్ సేవాలాల్ మహా రాజ్ బోగ్ బండర్ కార్యక్రమం,అనంత రం జగత్ బంజార ఆది సనాతన్ జ్యోతి కార్యక్రమం జరుగుతుందని బిక్ష గురుజీ వివరించారు.ఆయా కార్యక్రమాల్లో బంజా రాలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రమేష్ సాధు,నందు సాధు కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా వారు నిర్వహించారు.



## తాళ్లగూడెం గ్రామ అభివృద్ధికి బిఆర్ఎస్సంపూర్ణ సహకారం ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్

*కామేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ సహకరిస్తుం దని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు,తాళ్లగూడెం ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఆదివారం గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులతో నిర్వహించిన సమా వేశంలో శ్రీనివాస్ మాట్లాడారు.ఇటీవల పంచాయతీ రాజ్ శాఖ ద్వారా అనుమతి పొంది రోడ్డు పనులను చేపట్టడం జరిగిం దన్నారు.గ్రామ రైతులు అనేక ఏళ్ల తరబ డి రోడ్డు సౌకర్యం లేక అవస్థలు పడుతు న్న నేపథ్యంలో రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి కొనసాగిస్తున్నట్లు తెలిపారు.వర్షా లకు బురదమయం అయ్యే డొంక రోడ్లు బీటీ రోడ్లుగా మారు తున్న నేపథ్యంలో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలి పారు .కొంతమంది వ్యక్తులు బీటి రోడ్డు పనులను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవా లని భావించి బిఆర్ఎస్ మండల,జిల్లా పార్టీని తప్పు దోవ పట్టిస్తున్నారని తెలిపా రు.వారి చర్యలను గ్రామ బిఆర్ఎస్ తీవ్రం గా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు.నూతనం గా నిర్మిస్తున్న రోడ్డు వలన రైతులకు ఎం తగానో ప్రయోజనం కలుగుతుందన్నారు. రైతులు రోడ్డు విస్తరణకి సహకరిస్తుండగా, ఒకరిద్దరు వ్యక్తులు దానికి సహకరించక పోగా,కూర్చొని మాట్లాడుకొనే చిన్న సమ స్యని పెద్దదిగా చేసి రాజకీయ పార్టీలకి అంటగట్టటం తగదని పేర్కొ న్నారు.తెలం గాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కళ పల్లెల అభివృద్ధి ద్వారా నే బంగారు తెలంగాణ సాధ్యం అని.వారి ఆకాంక్ష బంగారు తెలంగాణ అన్నారు.బిఆర్ఎస్ అభివృద్ధికి ఎప్పుడు సహకరిస్తూనే ఉం టుందని. స్వలాభం కోసం అభివృద్ధిని ప్రక్కన పెట్టే వ్యక్తుల వ్యక్తిగత ప్రయోజన నిర్ణయాలను మాత్రమే వ్యతిరేకిస్తాం త ప్ప,అభివృద్ధికి ఎప్పుడు సహకరి స్తామని శ్రీనివాస్ అన్నారు.మండల యూత్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంగడాల నరేష్, మండల పార్టీ కార్యవర్గ సభ్యుడు కంప సాటి సురేష్, నాయకులు శెట్టి సంతోషరా వు,ముత్యం రామకృష్ణ,అంగడాల అనం తరా



వ ఖ ల ు , గో క ు ం ు ఉపేందర్,పెరుగు రా ము,బొంగాని కృష్ణ,కోల రమేష్ ,రామకృష్ణ బిఆర్ఎస్ కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ను పటిష్టంగా అమలు చేయాలి

### ప్రభుత్వ ఆశయం..

### కూలీల ఆకాంక్షలను నెరవేర్చాలి

### నిబంధనలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలి

### అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్య సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఏపీడి చలపతిరావు,డివివో సక్రియ నాయక్

*కామేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం ను పటిష్టంగా అమలు చేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి ఆదర్శంగా నిలవాలని ఏపీడి చలపతిరా వు,డివివో వి.సక్రియ నాయక్,ఏఎంవివో పవన్ కుమార్,క్వాలిటీ కంట్రోల్ అధికా రులు డి.వీరయ్య,అనిల్ కోరారు.కామేప ల్లి రైతు వేదికలో కామేపల్లి మండల 16వ,విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను



నిర్వహించారు.1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం 22 డిసెంబర్ 2025 నుండి 8 జనవరి 2026 వరకు నిర్వహించిన తనిఖీ తుది నివేదికను ఈ ప్రజా వేదికలో సోషల్ ఆడిట్ బృందం సమర్పించింది.దీంతో ప్రజా వేదికలో పంచాయతీల వారీ గా ఆ నివేదికలను చదివి వినిపించారు.అభ్యంతరాలను స్వీకరించారు.అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై తగు చర్య లు తీసుకుంటామన్నారు. వారి నుండి రికవరీలను కూడా చేయడం జరుగుతుం దని హెచ్చరించారు.ఈజీఎస్ ఫీల్డ్ అసి స్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.తద్వారా ప్రభుత్వ ఆశయము, కూలీలు, పేదల ఆకాంక్షలను నెరవేర్చి ఆదర్శంగా నిలవా లని అన్నారు.వేతనాల చెల్లింపు, పనుల నిర్వహణ, మస్టర్ల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.ఈ ప్రజా వేదిక లో ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, అంబుడ్స్ పర్సన్ రమేష్ బాబు, ఎస్ ఆర్ పి రంజిత్ కుమార్, విజిలెన్స్ విభాగానికి చెందిన శాస్త్రి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది,పంచాయ తీ కార్యదర్శులు, సోషల్ ఆడిట్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు. కాగా ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ప్రజా వేదిక రాత్రి 9 గంటల వరకు సాగింది.

## సీఎం సహాయనిధి..

### పేదల భరోసాహస్తం.. ఊటుకూరి రంజిత్

*కొణిజర్ల జనవరి 11 ప్రభాత వార్త :*

జబ్బున పడి సాయం కోసం ఎదురు చూస్తున్న పేదల కోసం ప్రభుత్వం అందించే సీఎం సహాయ నిదే వారికి పెద్ద భరోసా హస్తాన్ని అందిస్తుందని స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు ఊటుకూరి రంజిత్ అన్నారు.ఆదివారం మండల పరిధిలో పెద్దగోపతి గ్రామపంచాయతీకి చెందిన సంపేట ముత్తమ్మకు సుమారు 40000రూపాయల సీఎం సహాయ నిధి చెక్కుస్థానిక వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణలచే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఊటుకూరి రంజిత్ మాట్లాడుతూ అనారోగ్య బాధలో ఉన్న వారికి వైద్య సహాయం నిమిత్తం ప్రభుత్వం ద్వారా అందించె సీఎం సహాయ నిధి ద్వారా పేదలకు నేనున్నా అనే భరోసా హస్తం ఇచ్చి వారి బతుకుల్లో వెలుగులు నింపుతుండడం కాంగ్రెస్ పార్టీకి గర్వ కారణం అని ఎమ్మెల్యేకు



కృతజ్ఞతలు తెలిపి,ప్రభుత్వ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్కెట్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ తదితరులు ఉన్నారు.